


# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## సమన్వయంతో పనిచేసి ప్రధాని పర్యటన విజయవంతం చేద్దాం

- కూటమి నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- పర్యటన ఏర్పాట్లపై ఐదు కమిటీల నియామకం 5

# ఇంటికో ఇండస్ట్రియలిస్టు!




- కుప్పం నుంచే ప్రయోగాత్మక ప్రణాళిక
- రాష్ట్రానికి సీఎంనైనా కుప్పానికి ఎమ్మెల్యేనే
- ఐదేళ్ల విధ్వంసంతో అభివృద్ధి ఆగిపోయింది
- ఇక ప్రగతి పరుగు అన్‌స్టాపబుల్..
- మోడల్ సెగ్మెంట్, టూరిజం హబ్‌గా మార్చే ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పం దశా దిశ మారుస్తా
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా అడుగులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- స్వర్ణ కుప్పం -2029 డాక్యుమెంట్ ఆవిష్కరణ

2



## కుప్పం.. ఓ ప్రయోగశాల!


- ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇక్కడి నుంచే మొదలు
- కుప్పంలో ప్రతి ఇంటికీ రాయితీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు
- సోలార్ విద్యుత్ ఉత్పత్తితో బిల్లు భారం తగ్గుదల
- ప్రశాంతమైన కుప్పంలో విధ్వంసం సృష్టించారు
- ఇకపై ఎవరు తోక జాడించినా కత్తిరిస్తా...
- 'పీఎం సూర్యఘర్' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం

9

# ప్రకృతి సాగులో దేశానికే నమూనా

- రాబోయే ఐదేళ్లలో 100 శాతం ప్రకృతి సేద్యానికి కృషి
- త్వరలోనే 100 రూకార్ట్ సబ్జీ కూలర్లు...
- పనితీరు పరిశీలించి మరిన్ని తీసుకొస్తాం
- ఆహారమే ఔషధం... వ్యవసాయమే ఫార్మసీ
- ఆ రోజులు వస్తాయి: సీఎం చంద్రబాబు
- కుప్పం ప్రకృతి వ్యవసాయ విజన్-2029 విడుదల

5




## హెచ్ఎంపీవీపై అప్రమత్తం

- కొత్త వైరస్‌పై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అనుమానిత కేసులు నమోదు కాలేదన్న అధికారులు

3



## రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే మా లక్ష్యం

- మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!
- చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్
- టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

6,7

సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి

## అబద్ధాల కుతంత్రం-9

- జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసింది జగనే
- పట్టిసీమ ఒట్టిసీమ కాదు.. పంట దిగుబడులు పెంచిన భాగ్యసీమ
- 420 కాదు.. విజన్ 2020 నిజమై 30 లక్షల మందికి ఉపాధి కల్పించిన కల్పతరువైంది
- ప్రభుత్వ ఆస్తులు కుదవబెట్టింది జగన్.. పోర్టులు అమ్మేసింది జగన్
- చెత్తపన్ను వేసింది జగన్.. నాసిరకం మద్యం పోసి ప్రజల ప్రాణాలు తీసింది జగన్
- జగన్ అవలక్షణాలు చంద్రబాబుకు అంటకట్టి.. రాసిన అబద్ధమే వందసార్లు రాస్తున్న వర్ధెల్లి మురళి

3

## అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండండి!



- అహంకారం, విచ్చలవిడితనాన్ని ప్రజలు అంగీకరించరు
- పార్టీలో సంస్థాగత మార్పుల కోసం ఆలోచన
- ఒక పదవిలో రెండుసార్లు మాత్రమే ఉండాలనే అంశంపై చర్చ
- నెలరోజుల్లో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీచేస్తాం
- రఘురామ ఇంట్లో కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్

8





# ఇంటికో ఇండస్ట్రియలిస్టు!

కుప్పం (చైతన్య రథం): రాష్ట్రానికి ముఖ్యమంత్రినే అయినా.. కుప్పానికి ఎమ్మెల్యేనేనని, ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇకపై కుప్పం అభివృద్ధి అన్‌స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ -2029 డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం సెగ్మెంట్ అభివృద్ధిపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

### కుప్పంలో అభివృద్ధి పరుగులు

2024 ఎన్నికల తర్వాత రెండోసారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్‌గా యువ ఐఏఎస్‌కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాలు ఉన్నాయి. ప్రతి కుటుంబాన్నీ ఒక యూనిట్‌గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన, 100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్‌గా తయారు చేయడం వంటి నిర్దుష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ -2029 రూపొందించామన్నారు.




- కుప్పం నుంచే ప్రయోగాత్మక ప్రణాళిక
- రాష్ట్రానికి సీఎంనైనా కుప్పానికి ఎమ్మెల్యేనే
- ఐదేళ్ల విధ్వంసంతో అభివృద్ధి ఆగిపోయింది
- ఇక ప్రగతి పరుగు అన్‌స్టాపబుల్..
- మోడల్ సెగ్మెంట్, టూరిజం హబ్‌గా మార్చే ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పం దశా దిశ మారుస్తా
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా అడుగులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- స్వర్ణ కుప్పం -2029 డాక్యుమెంట్ ఆవిష్కరణ

### ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన సాగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపునకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను.

రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడుంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. దురదృష్టవశాత్తు దేవాలయంలాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

### ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం

నాడు విజన్-2020 నినాదమిస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించొచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాము. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్‌లోగా హంద్రీనీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్‌డ్యామ్ నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతోపాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్‌లో డీప్ టెక్నాలజీదే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5శాతం. దక్షణ కొరియా .5శాతంగా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.







# హెచ్‌ఎంపీవీపై అప్రమత్తం

- ఆందోళన అవసరం లేదని ప్రజలకు భరోసా
- తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచనలు
- కొత్త వైరస్‌పై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- అనుమానిత కేసులు నమోదు కాలేదన్న అధికారులు

అమరావతి (చైతన్య రథం): దేశంలో హెచ్‌ఎంపీవీ (వైరస్) కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై సీఎం చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ కేసులు ఇప్పటివరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాష్ట్రంలోకి కొత్తగా వచ్చి వెళ్లే వాళ్ళపై దృష్టి పెట్టాలని, ఎక్కడ అనుమానమున్నా పూర్తిస్థాయి పరీక్షలు జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యకుమార్, వైద్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌ఎంపీవీ వైరస్‌కు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదని, ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా హెచ్‌ఎంపీవీపై కేంద్రం అందించిన సాధారణ సలహా మరియు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వార్తల దృష్ట్యా ముఖ్యమంత్రి సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో పరిస్థితిని సమీక్షించారు. కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీనియర్ వైద్య నిపుణులు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ కేసులు ఏవీ నమోదు కాలేదని ఆయన చెప్పారు. తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యం మరియు ఐఎల్ఐ వంటి ఇన్ఫ్లుయెంజా కేసులలో కూడా ఎటువంటి పెరుగుదల నమోదు కాలేదన్నారు. ఈ వైరస్‌కు తేలికపాటి స్వభావం ఉన్నందున ఆందోళన అవసరం లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి అవసరమైన సాంకేతిక ఇన్‌పుట్‌లను అందించడానికి మైక్రో బయాలజిస్ట్, పీడియాట్రిషియన్స్, పల్మోనాలజిస్ట్ మరియు ప్రివెంటివ్ మెడిసిన్ ప్రొఫెసర్‌లతో నిపుణుల కమిటీ (టాస్క్ ఫోర్స్) ఏర్పాటు చేశామన్నారు. పరిస్థితిని మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అంశంపై ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు అందచేస్తుందని వివరించారు. ఇది ఒక నిర్దిష్ట కాలపు (సీజనల్) వైరస్ కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైరస్ ప్రభావితుల పరీక్ష కోసం, హెచ్‌ఎంపీవీ వైరస్‌ని పరీక్షించడానికి యూనిప్లెక్స్ కిట్‌లను సేకరించాలన్నారు.

రాష్ట్రంలో ఐసిఎంఆర్ గుర్తింపు పొందిన 10 వైరాలజీ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయని, ఈ సౌకర్యాలలో హెచ్‌ఎంపీవీ పరీక్షలు చేయవచ్చని చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) పూణేలో హెచ్‌ఎమ్‌పీవీ నిర్ధారణ పరీక్ష జరగాలని కేంద్రం సూచించిందన్నారు. ఐసీఎంఆర్ గుర్తింపు పొందిన విడిఆర్ఎల్ ల్యాబ్‌లకు అవసరమైన టెస్టింగ్ కిట్‌లను సరఫరా చేస్తామని కేంద్రం తెలిపిందన్నారు. జర్మనీ నుండి మొదటగా 3000 టెస్టింగ్ కెపాసిటీ కిట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. 4.50 లక్షల ఎన్95 మాస్కులు, 13.71 లక్షల ట్రిపుల్ లేయర్డ్ మాస్కులు, 3.52 లక్షల పిపిఈ కిట్లు తక్షణమే అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలియచేశారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలకు సరఫరా చేయడానికి పైవాటిని మరియు శానిటైజర్‌లు మరిన్ని స్టాక్‌లను రాబోయే మూడు నెలలకు సేకరించాలని సీఎం సూచించారు. చికిత్స కోసం అవసరమైన ఔషధాల లభ్యతను కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. హెచ్‌ఎంపీవీ సంబంధిత అనారోగ్యం చికిత్సకు అవసరమైన మందులు తగినన్ని అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలియచేశారు. అవసరమైతే, రిబావిరిన్ వంటి ప్రత్యేక మందులను ఎపిఎంఎస్ఐడిసి ద్వారా సరఫరా చేసే వరకు స్థానికంగానే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. అన్ని ప్రభుత్వ బోధన మరియు జిల్లా ఆసుపత్రులలో 20 పడకల ఐసోలేషన్ వార్డులను అవసరమైతే సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని అన్ని ఓపి ప్రాంతాల్లో ఆటో శానిటైజర్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయంలేని ఆక్సిజన్ సరఫరా, ఆక్సిజన్ పైపులైన్లు, లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా మరియు పిఎస్ఎ ప్లాంట్ల లభ్యతవంటి అంశాలపై అన్ని ఆసుపత్రులలో మాక్ డ్రిల్ నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదైన తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ మరియు ఇన్‌ఫెక్షన్ ఐఎల్ఐ వంటి ఇన్‌ఫ్లుఎంజా కేసులను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. తదుపరి నిర్వహణ కోసం ఏదైనా హాట్‌స్పాట్‌లను గుర్తించడంతో పాటు ప్రజలకు... సబ్బుతో 20 సెకన్లపాటు హ్యాండ్ వాష్, మాస్క్ వాడకం, పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. నమోదవుతున్న జ్వరబాధితులపై నిఘా ఉంచాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైరస్ తీవ్రత ఏమీ లేదని సీఎం స్పష్టం చేశారు. అందువల్ల భయాందోళన అవసరం లేదని, కేసుల పెరుగుదలతో ఎదురయ్యే పరిస్థితిని ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య, మరియు కుటుంబ సంక్షేమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

### ఆందోళన అవసరం లేదు: వైద్య మంత్రి

అంతకుముందు వైద్య ఆరోగ్యమంత్రి వైజాగ్‌నుండి హెచ్‌ఎంపీవీ వ్యాప్తిపై ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్యశాఖ పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. తాజా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు వివరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ సీయస్ ఎంటి కృష్ణబాబుతోపాటు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, ఎపిఎంఎస్ ఐడిసి ఎండి డాక్టర్ ఎ సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం-9

- జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసింది జగనే
- పట్టిసీమ ఒట్టిసీమ కాదు.. పంట దిగుబడులు పెంచిన భాగ్యసీమ
- 420 కాదు.. విజన్ 2020 నిజమై 30 లక్షల మందికి ఉపాధి కల్పించిన కల్పతరువైంది
- ప్రభుత్వ ఆస్తులు కుదవబెట్టింది జగన్.. పోర్టులు అమ్మేసింది జగన్
- చెత్తపన్ను వేసింది జగన్.. నాసిరకం మద్యం పోసి ప్రజల ప్రాణాలు తీసింది జగన్
- జగన్ అవలక్షణాలు చంద్రబాబుకు అంటకట్టి.. రాసిన అబద్ధమే వందసార్లు రాస్తున్న వర్ధెల్లి మురళి

'చేతలు గడప దాటకుండానే మాటలు కోటలు దాటించే కోతలరాయుళ్లు'.. అంటూ వర్ధెల్లి మురళి సాక్షిలో జగన్ అవలక్షణాన్ని చంద్రబాబుకు అంటకట్టే కుతంత్రపు రాత రాశారు.

జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాంను గల్లంతు చేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో జలజగడం సృష్టించి కృష్ణా, తుంగభద్ర, గోదావరి నదులపై రాష్ట్ర హక్కుల్ని కేంద్రానికి ధారాదత్తం చేశారు. రివర్స్ టెండర్ పేరుతో పోలవరం నిర్మాణాన్ని 15 నెలలు ఆలస్యం చేయడం వల్ల వరదలకు డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది... 2021కి పోలవరం పూర్తి చేస్తానన్న జగన్ మాటలు కోటలు దాటాయి కానీ, ఆచరణ గడప దాటలేదు.

పట్టిసీమను ఒట్టిసీమ అని జగన్ ముఠా ఎగతాళి చేసింది. రికార్డు సమయంలో పట్టిసీమను చంద్రబాబు పూర్తి చేయడం వల్ల రూ.50 వేల కోట్ల విలువైన పంట దిగుబడులు వచ్చాయి. రాయలసీమకు పట్టిసీమ వల్ల నీటిలభ్యత పెరిగింది.

విజన్ 2020ని 420 అని జగన్ తండ్రి ముఠా నిందా ప్రచారం చేసింది. విజన్ 2020 నేడు నిజమై సైబరాబాద్.. ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గాలలోని రైతుల బిడ్డలకు, కూలీల బిడ్డలకు 30 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది.

తెలుగుగంగపై దుష్ప్రచారం చేశారు. ఎన్‌టీఆర్‌పై దాడికి ప్రయత్నించారు. నేడు తెలుగుగంగే రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు వరప్రసాదమై నిలిచి ఉన్నది. రేపు పోలవరం..నదుల అనుసంధానం నిజం కాబోతున్నది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో పేర్కొన్న నదుల అనుసంధానంలో భాగంగా జలహారతి కూడా నిజమై కృష్ణా, గోదావరి జలాలు రాష్ట్రమంతటా గలగలా పారి కరువు రహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. భవిష్యత్తును చూడలేని కబోధులు విజన్‌ను ఎగతాళి చేసి శునకానందం పొందుతారు. లేదా విధ్వంస రచన చేస్తారు.

జగన్ రూపకల్పన చేసిన గోదావరి..బనకచర్ల ప్రాజెక్ట్‌ను చంద్రబాబు కాపీ కొట్టారని మరో అబద్ధం సాక్షిలో రాశారు. గోదావరి..బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అనుసంధానం కోసం చంద్రబాబు 2019లోనే వైకుంఠపురం దగ్గర శంకుస్థాపన చేసిన దృశ్యాన్ని రాష్ట్రమంతా చూసింది. ఈ చంద్రబాబు స్కీంను కాపీ కొట్టింది జగనే. కాపీ కొట్టే అలవాటు జగన్‌ది కాగా, చంద్రబాబు సృష్టికర్తగా రుజువై ఉన్నారు.

పోలవరం 41.15 మీటర్ల ఎత్తుకే నీటి నిల్వను పరిమితం చేస్తే.. కుడి కాల్వ ఆయకట్టుకే సరిపోని నీటిని బనకచర్లకు తరలించడం ఎలా సాధ్యమంటూ వర్ధెల్లి మురళి మరో కుతర్కం లేవదీశారు. 41.15కు పరిమితం చేసే ఆలోచన జగన్‌దేగాని చంద్రబాబుది కాదు. చంద్రబాబు 2014-19లో పోలవరం ఎత్తు 45.72 మీటర్లకు రూ.55వేల కోట్ల అంచనాతో కేంద్ర ప్రభుత్వ టెక్నికల్ అడ్వయిజరీ కౌన్సిల్ ఆమోదం సాధించారు. నేడుకూడా 45.72 మీటర్లమేర నిర్మించడమే కూటమి ప్రభుత్వ కృతనిశ్చయమని స్పష్టం చేయడమైంది. -అయినా మురళి అలవాటుగా 41.15 మీటర్లేనని అబద్ధాలు రాశారు. మురళి తెలంగాణవాసి కనుక పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండకూడదని కోరుకుంటున్నట్టు ఉన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పోలవరం ఎత్తు 45.72 మీటర్లు నిర్మించి నదుల అనుసంధానం చేస్తుంది. గోదావరి జలాలు బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించి దానినుంచి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు అనుసంధానిస్తుంది. పెన్నానదికి తరలిస్తుంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేస్తుంది. పురుషోత్తపట్నం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి ఉత్తరాంధ్రనూ సస్యశ్యామలం చేస్తుంది.

రోడ్ల నిర్మాణాన్ని ప్రయివేట్‌వారికి అప్పజెప్పిన విధంగానే ఈ ప్రాజెక్టును కూడా ప్రయివేటువారికి పదేళ్లపాటు రుసుము వసూలుకు ఇస్తారనే విధంగా రాశారు. గతంలో జాతీయ రహదారుల నిర్మాణంలో కూడా ఇలాగే ప్రజలను రెచ్చగొట్టారు. ఈ రోజు జాతీయ రహదారుల్లో ట్రాక్టర్లు, ఆటోలు, టూ వీలర్లకు టోల్ వసూలు చేయడం లేదు. కార్లు, భారీ వాహనదారులు కూడా ఈ రహదారులపై చక్కగా ప్రయాణం చేయగలుగుతున్నారు. సమయం ఆదా అవుతున్నది. కుదుపులు లేవు. వాహనాల రిపేర్ల ఖర్చు, డీజిల్, పెట్రోల్ ఖర్చు ఆదా అవుతున్నది. ప్రతి నూతన స్కీముపై రాజకీయ స్వార్థం కోసం అబద్ధాలు చెప్పి ప్రజల్ని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నది అవినీతి సాక్షి మీడియా.

పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన సంకల్పంపై కూడా విషపురాతలు రాశారు. చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను పెంచిపోషించి కోటిమంది మహిళల్ని పేదరికం నుంచి విముక్తి చేశారు. విజన్ 2020 ద్వారా సైబరాబాద్ సృష్టించి 30 లక్షలమంది పేదల బిడ్డల్ని పెద్ద జీతాలు పొందేవారిగా అభివృద్ధి చేశారు. కూలీల బిడ్డలు కూడా ఈ రోజు వివిధ దేశాలలో పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు కృషి మూలంగానే. అమరావతిలో ఎస్సీ, బీసీ, ఎస్టీలు పెద్దఎత్తున లబ్ధిపొందారు. పీ4 విధానం ద్వారా 2047నాటికి పేదరిక నిర్మూలన జరుగుతుంది. జగన్ పాలనలో మద్యంరేట్లు పెంచి పేదల బిడ్డలు తినాల్సిన వారి తండ్రి సంపాదనను రూ.2 లక్షల కోట్లు జగన్ ప్రభుత్వం కొల్లగొట్టింది. నాసిరకం మద్యం వల్ల 35 లక్షలమంది పేదలు ఆరోగ్యం చెడి, వారి సంపాదన చెడి, పేదలు నిరుపేదలయ్యారు. లక్షలాది ఎకరాలు పేదల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు. లాండ్, శాండ్, వైన్, మైన్, రేషన్ బియ్యం, గంజాయి మాఫియా ద్వారా పేదల సంపాదన కొల్లగొట్టింది జగన్ ముఠానే!



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# కుప్పం.. ఓ ప్రయోగశాల!

- ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇక్కడినుంచే మొదలు
- కుప్పంలో ప్రతి ఇంటికీ రాయితీతో సోలార్ ఏర్పాటు
- సోలార్ విద్యుత్ ఉత్పత్తితో బిల్లు భారం తగ్గుదల
- ప్రశాంతమైన కుప్పంలో విధ్వంసం సృష్టించారు
- ఇకపై ఎవరు తోక జాడించినా కత్తిరిస్తా...
- 'పీఎం సూర్యఘర్' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన ముఖ్యమంత్రి




కుప్పం (చైతన్య రథం): రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రమంతటా అమలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'పీఎం సూర్యఘర్ కింద కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వందశాతం రాయితీతో సౌర ఫలకలు ఏర్పాటు చేసి.. విద్యుత్ అందించడమే లక్ష్యం. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతాము. మన ఇంటిపైనే విద్యుదుత్పత్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. మా చిన్నప్పుడు కరెంటు సరిగా ఉండేది కాదు. లాంతర్ల దగ్గర చదువుకునేవాళ్లం. కరెంటు ఎక్కడో ఉత్పత్తి అయ్యేది. దాన్ని మనం వాడుకునేవాళ్లం. కరెంటుపోతే బాధతో తిట్టేవాళ్లం. ఇప్పుడు మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే పరిస్థితికి వచ్చాం. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని నిర్ణయించాం. నేను సోలార్, విండ్ కరెంటుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. వీటితో విద్యుదుత్పత్తి చేస్తే చార్జీలు తగ్గుతాయి. 100 శాతం సోలరైజేషన్ చేసేందుకు అధునాతన కాన్సెప్ట్‌తో ముందుకొచ్చిన ఐఐటీ కాన్పూర్‌ను అభినందిస్తున్నా' అన్నారు.

### మన ఇంటిపైనే విద్యుత్ తయారీ

సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుంది. ఒక్కో కిలో వాట్‌కు రూ.30 వేలు చొప్పున రూ.60 వేలు ఇస్తారు. అయితే రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తికి రూ. లక్షా 10 వేలు ఖర్చవుతుంది. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. మీరు 60 యూనిట్లు కరెంటు వాడితే రూ.200 నుంచి 300 బిల్లు కడుతున్నారు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్‌కు ఇవ్వొచ్చు. నాలుగైదు ఏళ్లు మీరు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్‌కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు మీ సొంతమవుతాయి. పైగా మీకు ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుంది. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా డిపార్ట్‌మెంట్ తీసుకుంటుంది. సోలార్‌తో విద్యుదుత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వొచ్చు' అన్నారు.




### కాలుష్య కోరల్లో చిక్కుకున్నాం

క్యాన్సర్‌వంటి వాటికి కాలుష్యమే కారణం. మనం తినే తిండి, పీల్చే గాలి మొత్తం కాలుష్యమే. ఎరువులతో పండించిన పంట తిని మనం రోగాలబారిన పడుతున్నాము. పొల్యూషన్ లేకపోతే 100 ఏళ్లు జీవించవచ్చు.. ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం వేయడంతో రోగాల బారిన పడుతున్నాము. చెట్లను పెంచాలి. ఆ గాలి పీల్చితే మీ ఆరోగ్యం బాగుంటుంది. మన కుప్పం నియోజకవర్గంలో కొన్నిచోట్ల 1200 అడుగుల లోపల నీరుంది. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేసి కృష్ణా జలాలు కుప్పం నియోజకవర్గానికి తీసుకొస్తాము. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతాం' అని చంద్రబాబు వివరించారు.

### ఐదేళ్లలో కుప్పంలో
## అరాచకం సృష్టించారు

ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో విధ్వంసాలు సృష్టించి, ప్రజలను ఇబ్బందులపాలు చేశారు. ఇష్టానుసారంగా ఎవరైనా తోకలు జాడిస్తే కట్ చేస్తా. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, నెడ్ క్యాప్ వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర్ బాబు, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి జి విధ్యాదరి, కడ పిడి వికాస్ మర్మత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.












చైతన్యరథం

# ప్రకృతి సాగులో దేశానికే నమూనాగా కుప్పం

- రాబోయే ఐదేళ్లలో 100 శాతం ప్రకృతి సేద్యానికి కృషి
- త్వరలోనే 100 రూకార్ట్ సబ్జీ కూలర్లు...
- పనితీరు పరిశీలించి మరిన్ని తీసుకొస్తాం
- ఆహారమే ఔషధం... వ్యవసాయమే ఫార్మసీ
- ఆ రోజులు వస్తాయి: సీఎం చంద్రబాబు
- కుప్పం ప్రకృతి వ్యవసాయ విజన్-2029 విడుదల




కుప్పం (చైతన్య రథం): ప్రకృతి వ్యవసాయంలో కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే నమూనాగా తయారు మార్చుతానని, రాబోయే ఐదేళ్లలో వందశాతం ప్రకృతి వ్యవసాయంగా మార్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏ వ్యక్తికి ఏ మందులు అవసరమో ప్రస్తుతం తయారవుతున్నాయని, భవిష్యత్తులో ఏ వ్యక్తికి ఏ ఆహారం అవసరమో అదే పండించే విధానం కుప్పం నుంచే ప్రారంభం కావాలన్నారు. మన పొలాలే ప్రజలకు శ్రీరామ రక్షగా పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జనభా అంతా ఆర్గానిక్ ఆహారమే తినే పరిస్థితి వస్తుందని తెలిపారు. కుప్పం ప్రకృతి వ్యవసాయం విజన్ 2029ను సోమవారం విడుదల చేశారు. అనంతరం శీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి అయ్యారు. రైతులు చేస్తున్న సాగు పద్ధతులను అడిగి తెలుసుకుని వారి అనుభవాలు ఆసక్తిగా విన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

## ఆహారమే మందులు... వ్యవసాయమే ఫార్మసీ

'రాబోయే రోజుల్లో వ్యక్తిగత ఆహారం తప్పకుండా వస్తుంది. ఆహారమే మందులు... వ్యవసాయమే ఫార్మసీగా తయారయ్యే రోజులు వస్తాయి. ప్రకృతి సేద్యంతో పండించిన ఆహారంతింటే ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పెద్దల కాలంలో వారు పండించుకుని తిన్న ఆహారంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులకు మెళకువలు నేర్పించేందుకు గతంలో పాలేకర్‌ను మన రాష్ట్రానికి పిలిచి 10 రోజులుపాటు సమావేశాలు నిర్వహించాం. ప్రకృతి వ్యవసాయం సహకారానికి ప్రపంచంలోని సంస్థలు ముందుకొచ్చాయి. మన పెద్దలు చూపిన సైన్స్‌ను తిరిగి కొనసాగించే పరిస్థితికి వస్తున్నాం. ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన నాలెడ్జ్‌ను అందించాలి. ప్రకృతి సాగులో పంటలను చూసినప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఉద్యోగాలు చేసినప్పుడు కూడా లేని సంతోషాన్ని ప్రకృతి సాగులో చూస్తున్నామని కొందరు చెప్పున్నారు. మన రాష్ట్రంలో చేసే ప్రకృతి సాగు విధానాన్ని, మార్కెంటింగ్‌ను కంప్యూటరైజ్డ్ చేస్తున్నాం.














## త్వరలో 100 రూకార్ట్ సబ్జీ కూలర్లు

రైతు సాధికార సంస్థ సమర్థవంతంగా టెక్నాలజీతో ముందుకెళ్తోంది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ లేకుంటే ప్రకృతి పంటలను పేరు చెప్పి అమ్ముకుంటున్నారు. కొనుగోలుదారులు కూడా గందరగోళం అవుతున్నారు. అలాంటిదేమీ లేకుండా ఆర్గనైజేషన్ల ద్వారా సర్టిఫికేషన్ అందిస్తున్నారు. ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తాం. కుప్పంలో నేషనల్ డైరీ డెవలెప్మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) కూడా డైరీకి ఒకటి, పండ్లు కూరగాయల కోసం రెండు యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తోంది. దీనిద్వారా మన యువతకు ఉద్యోగ కల్పన జరుగుతుంది. రూకార్ట్ సబ్జీ కూలర్లను కూడా 100 తీసుకొస్తాం. వాటిల్లో కూరగాయలు, పండ్లు, పూలు ఉంచితే వారంపాటు తాజాగా ఉంటాయి. వీటి పనితీరు చూశాక మరిన్ని తీసుకొస్తాం. గ్రీన్ ఎనర్జీ, చెత్త నుండి విద్యుత్ తయారీ, ప్రకృతి వ్యవసాయం అనుకున్నట్లుగా సాధిస్తే ఆసుపత్రులకు వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకొచ్చిన రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. గతంలో ఇజ్రాయిల్ టెక్నాలజీతో ఇక్కడికి డ్రిప్ తీసుకొచ్చాం. కుప్పం మంచి వాతావరణం కలిగిన ప్రాంతం. వాణిజ్య పంటలకు అనుకూలమైంది. దీనికి ప్రకృతి వ్యవసాయం తోడైతే మంచి మార్కెట్ ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా

# విద్యాభివృద్ధే మా లక్ష్యం

- మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!
- చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్
- టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన




ఉండి/భీమవరం (చైతన్యరథం): విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమతమన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని మంత్రి అయిన తరువాత మొదటి నిర్ణయం తీసుకున్నాను. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసాను. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించ కూడదని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని కచ్చితంగా చెప్పానని మంత్రి లోకేష్ తెలిపారు.

108 ఏళ్ల చరిత్ర కలిగి, ఇటీవల ఆధునీకరించిన పశ్చిమ గోదావరి జిల్లా ఉండి లోని జెడ్పీ హై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ సోమవారం ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరం చేరుకుని అక్కడ దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్‌గా నామకరణం చేసిన భీమవరం - ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను వేదికపై నుంచి మంత్రి లోకేష్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

### సంకల్పం ముఖ్యం

మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారు. ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించారు. సిరీస్ రాజు లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్‌లో చదువుకున్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులను చూస్తే కాలేజీ రోజులు గుర్తు వస్తున్నాయి. కాలేజీలో ఫ్రెండ్ షిప్ జీవితాంతం గుర్తుంటుంది. 2019-24 మధ్యలో కుటుంబం ఇబ్బందులు పడ్డప్పుడు నాకు స్నేహితులు అండగా నిలిచారు. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాలను మిత్రులకు చెప్పి పరిష్కరించుకోవాలి. నాకు కఠినమైన ప్రయాణం ఇష్టం. మంగళగిరిలో 1985 తర్వాత టిడిపి గెలవలేదు. 2019లో 5300 ఓట్లతో ఓడిపోయా. అయిదేళ్లు నియోజకవర్గాన్ని వదలకుండా కష్టపడ్డా. ప్రజల ఆశీస్సులతో ఈ సారి 91వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తి మనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

### దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర

ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి, దానికోసం చివరి వరకు పని చేసిన మహావ్యక్తి రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థతను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. ఇతర దేశాల కంపెనీల ను కొనుగోలు చేసి విజయవంతంగా నడిపిన గొప్ప వ్యక్తి ఆయన. టాటా కంపెనీ పేరు వినగానే ఒక గౌరవం, ఒక ఆదరణ, ఒక నమ్మకం కలుగుతుంది. కోట్ల మంది విశ్వాసాన్ని పొందడం, దాన్ని దశాబ్దాలుగా కొనసాగించడం చిన్న విషయం కాదు. దీని వెనక ఎంతో దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి ఉంది. రతన్ టాటా సామాజిక కార్యక్రమాలకు కూడా పెద్ద ఎత్తున ఆర్థిక సాయంచేసి ఉదారతను చాటుకున్నారు.మా అమ్మమ్మ క్యాన్సర్‌తో చనిపోతే హైదరాబాద్‌లో వరల్డ్ క్లాస్ వైద్యం ఉండాలనే ఉద్దేశంతో దివంగత ఎన్టీఆర్ బసవ తారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశారు. ఆ సంస్థ కోసం 1992లో రతన్ టాటా రూ.25 కోట్లు విరాళం ఇచ్చారు. 2014 హుద్‌హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సీఈఓకు నేను ఫోన్ చేస్తే 30 సెకన్లలో రూ.3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్పకాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదని చెప్పటం వాళ్ల గొప్పతనం. ఆ మహనీయుడు చనిపోయే ముందు నేను బాంబే హౌస్‌కు వెళ్లాను. అప్పటికే తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్.. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి 10వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. దేశాభివృద్ధికి ఆయన చేసినసేవలకు గుర్తుగా రాష్ట్రంలో ప్రజా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసి యువతకు మెరుగైన నెట్ వర్కింగ్ అందించేందుకు కృషిచేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.




### టాటా గ్రూపును అగ్రగామిగా తీర్చిదిద్దిన రతన్

టాటా గ్రూప్ రతన్ టాటా హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. టాటా గ్రూపును సాల్ట్ నుంచి సాఫ్ట్‌వేర్ వరకు తీసుకెళ్లారు.లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 50 స్టార్టప్‌ల్లో పెట్టుబడి పెట్టారు. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎస్‌ను.. దేశంలో వెయ్యి కోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. 'ఇండికా' కారును దేశీయంగా అభివృద్ధి చేయడం ద్వారా, భారత ఆటోమొబైల్ కంపెనీలకు సొంతంగా కార్లను అభివృద్ధి చేసే సత్తా లేదన్న వాదానికి ఆయన తెరదించారు.

టాటా గ్రూప్ నుంచి గతంలో ప్రభుత్వ పరమైన ఎయిరిండియాను మళ్లీ టాటాల పరిధిలోకి తేవాలన్నది రతన్ టాటా చిరకాల వాంఛ. అందులో భాగంగానే తమ గ్రూప్ వ్యవస్థాపకుడు జేఆర్‌డీ టాటా ప్రారంభించిన ఎయిర్ ఇండియాను మళ్లీ తమ పరిధిలోకి తేవాలనే ఏకైక లక్ష్యంతోనే ఎయిర్ ఇండియాను టాటా కొనుగోలు చేశారు. టాటాను ఇండియాలోనే కాకుండా

- (మిగతా వివరాలు 7లో)





# రాజకీయాలకు అతీతంగా
# విద్యాభివృద్ధే మా లక్ష్యం




(6వ పేజీ తరువాయి)

ప్రపంచ పటంపై సగర్వంగా నిలబెట్టిన గొప్ప వ్యక్తి పద్మవిభూషణ్ రతన్ టాటా. 1961లో టాటా గ్రూప్‌లో చేరిన రతన్ టాటా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించించారు. వ్యాపారాలు చేయడం వేరు... విలువలతో కూడిన వ్యాపారాలు చేయడం వేరు. అలాంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకి వచ్చే మహనీయుడు రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం ఏర్పాటు చేసిన రఘురామ కృష్ణంరాజుకు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు.

## చదువుతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే

ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లినా మీరు చదువుకున్న స్కూల్స్‌ను మర్చిపోకండి. మీరు చదువుకున్న గ్రామాల్లో కంపెనీల శాఖలు ఏర్పాటు చేయండి. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొంది స్తున్నాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలనే ఉద్దేశంతో ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్" పంపిణీ చేశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. త్వరలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నాం. కేజీ టూ పీజీ కరిక్యులం మారుస్తున్నాం. చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. గతంలో నేను పాదయాత్ర చేసినపుడు అనేకమంది మహిళలు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు గౌరవించేలా చట్టాలుచేస్తే సరిపోదు, సమాజంలో మార్పురావాలి. మార్పు ఇంటినుంచే మొదలుకావాలి. మార్పు తేవడానికి ఆడ-మగ సమా నమనే భావన కల్పిస్తాం. మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదు. ఆడ, మగ సమానం అనే భావన పాదుకొల్పేలా ప్రత్యేక పాఠాలు తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావుని నియమించాం. వారి మార్గదర్శకత్వంలో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్

ఉండి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఉండి నియోజకవర్గం ఎప్పుడూ నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్ ఆర్. ఆర్ఆర్ఆర్ అంటే.. రియల్, రెస్పాన్సిబుల్, రెబల్. గత ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. ఎమ్మెల్యే అయ్యాను, డిప్యూటీ స్పీకర్ అయ్యాను అని ఆర్ఆర్ఆర్ రిలాక్స్ కాలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. తనను కొట్టిన పోలీసులకు వాహనాలు కొనిచ్చిన విశాల హృదయుడు ట్రిపుల్ ఆర్. రాష్ట్రం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ప్రతినెలా రూ.4వేల కోట్ల లోటు ఉంది. అయినప్పటికీ సవాళ్లను అవకాశంగా తీసుకుని నియోజకవర్గ అభివృద్ధి కోసం రఘురామ పనిచేస్తున్నారు. కలెక్టర్ అథారిటీగా ఉండి డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేసారు. రఘురామ, ఆయన మిత్రులు చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్న తరువాత ఆశ్చర్యానికి గురయ్యాను. సుమారుగా రూ.60 లక్షలు ఖర్చు చేసి ఉండి జెడ్పీ హై స్కూల్‌ను పునర్నిర్మించారు. నియోజకవర్గంలో 34 స్కూల్స్ ఉంటే 31 స్కూల్స్‌లో ఇప్పటికే మరమత్తులు పూర్తి చేసి ప్లే గ్రౌండ్స్ కూడా ఏర్పాటు చేసారు. బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్‌లో బెడ్స్ ఏర్పాటు చేసారు. పోలీస్ స్టేషన్లను ఆధునీకరించి, కొత్త వాహనాలు కూడా సమకూర్చారు. డ్రెయిన్స్, పంట కాలువలు శుభ్రం చేస్తున్నారు. సురక్షిత తాగునీరు అందించేందుకు 34 గ్రామాల్లో మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఉండి రోడ్డు - జువ్వలపాలెం రోడ్డును కలిపే లింక్ రోడ్డును రతన్ టాటా పేరుతో రూ.2.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అభివృద్ధి పనుల కోసం ఆయన, ఆయన మిత్రులు సుమారుగా రూ. 10 కోట్లు ఖర్చు చేసారు. నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ రఘురామ చేస్తున్న కృషిని మంత్రి లోకేష్ అభినందించారు. రఘురామరాజు చేసిన అభివృద్ధి చూశాక.. ఉండితో మంగళగిరి పోటీపడాలని భావిస్తున్నా. ఉండి అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం నుంచి సహకారం అందించే బాధ్యత తీసుకుంటా. డ్రగ్స్, గంజాయి వల్ల భవిష్యత్ తరాలు నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరిలో గంజాయి కారణంగా తన బిడ్డ నాశనమైందని ఒక తల్లి చెప్పింది. మత్తు పదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో క్యాంపెయిన్ రూపొందించాం. ఈగల్ టీమ్‌లు ఏర్పాటుచేస్తున్నాం. గంజాయి నిర్మూలనను ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటోంది. సినిమా ట్రయిలర్ లో వచ్చే ముఖేష్ మాదిరిగా డ్రగ్స్ వల్ల యువత బతుకు దుర్భరంగా మారుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో, డోన్ట్ బి ముఖేష్ అని ప్రచారం చేపడుతున్నాం. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసశర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు), మద్దిపాటి వెంకట్రాజు (గోపాలపురం), తదితరులు పాల్గొన్నారు.





















చైతన్యరథం

# అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండండి!

- అహంకారం, విచ్చలవిడి తనాన్ని ప్రజలు అంగీకరించరు
- పార్టీలో సంస్థాగత మార్పుల కోసం ఆలోచన
- ఒక పదవిలో రెండుసార్లు మాత్రమే ఉండాలనే అంశంపై చర్చ
- నెలరోజుల్లో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీచేస్తాం
- రఘురామ ఇంట్లో కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్
- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ గృహాన్ని సందర్శించిన యువనేత







ఉండి/భీమవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా పెద అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నివాసాన్ని మంత్రి లోకేష్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలతో లోకేష్ మాట్లాడుతూ... నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు, ఆర్భాటాలు వద్దు.. అహంకారం, విచ్చలవిడితనాన్ని ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. నెలకి రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రం నడుస్తోంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకే సారి వెయ్యి రూపాయిలు పెంచాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే.

అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేసేందుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్‌కు లేదు. సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పిన జగన్ మోసం చేశాడు. సంపూర్ణ మద్యపాన నిషేదం అని చెప్పి జె-బ్రాండ్లతో దోచుకున్నారు, తన పాలనా కాలంలో అమ్మ ఒడి మూడు ఏళ్లు మాత్రమే ఇచ్చాడు. ఇవన్నీ మనం ప్రజలకు వివరించాలి. సంక్షేమ కార్యక్రమాలు అమలు, పెన్షన్ పంపిణీలో కార్యకర్తలు భాగస్వామ్యం అవ్వాలని మంత్రి లోకేష్ సూచించారు.

## టీడీపీలోనే కార్యకర్తలకు పెద్దపీట

కార్యకర్తలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యత ఇతర ఏ పార్టీ ఇవ్వదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారా సాయం అందించేలా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం.

గత ఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు క్షేత్ర స్థాయిలో పని చేసిన వారికే ప్రాధాన్యతనిస్తాం. గ్రామ స్థాయి కార్యకర్తను పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకెళ్లేలా ఒక ఆలోచన చేస్తున్నాం. అందరూ ఒప్పుకుంటే దానిపై నిర్ణయం తీసుకుంటాం. రెండు పర్యాయాలు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఉన్న పదవి నుంచి వైదొలగి ఒక టర్మ్ ఖాళీగా అయినా ఉండాలి. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటే నేను, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వచ్చే విడత పదవి తీసుకోకుండా సామాన్య కార్యకర్తలుగా పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారు పొలిట్‌బ్యూరో వరకూ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై పార్టీలో నిరంతరం చర్చ జరగాలి. అప్పుడే పార్టీ పది కాలాలపాటు వర్థిల్లుతుందని మంత్రి లోకేష్ చెప్పారు.



## శ్రీనివాసవర్మ గృహాన్ని సందర్శించిన లోకేష్

రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ గృహాన్ని మంత్రి లోకేష్ సందర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర మూడు పార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్‌గా ఎన్డీయేకి మద్దతు పలికాం. అందుకే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తోంది. రాజమండ్రి సభలో ప్రధాని ఎన్ని సీట్లు గెలుస్తాం అని అడిగితే 22 ఎంపీ సీట్లు గెలుస్తాం అని చెప్పాను, 21 సీట్లు గెలిచాం. నాటి సైకో పాలనలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు నలిగిపోయారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలి. 2047 - వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ ప్రధాని నాయకత్వాన్ని బలోపేతం చేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు), తదితరులు పాల్గొన్నారు.















## కుప్పంలో సూర్యోదయం..

# ఇంటింటికీ కావాలి ఆదర్శం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో 'సౌర పొద్దు' పొడవనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం కేరాఫ్ అడ్రస్‌గా నిలవనుంది. నియోజకవర్గంలో ఉన్న సుమారు 50 వేల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయి. గృహ విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు సీఎం సొంత నియోజకవర్గంలో ప్రారంభం కానుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో సంక్షేమం, ప్రగతి రథ చక్రాలపై రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు. వైసీపీ పాలనలో నాయకులు రాష్ట్రంలోని వ్యవస్థలను, సహజ వనరులను నాశనం చేశారు. కేంద్రం కేటాయించిన పథకాలు, ఇచ్చిన నిధులు ఖర్చు పెడితే సమాధానం చెప్పుకోవాల్సి ఉం టుందని వాటిని వద్దని చెప్పి పంపిన ఐదేళ్ల నియంత పాలనను ఆంధ్ర రాష్ట్ర ప్రజలం దరూ కళ్లారా చూశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి ఎలాంటి అద్భుతాలు చేయవచ్చనేది ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం. అలాంటి అద్భుతాల్లో ఒకటే కుప్పంలో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇంటింటా సోలార్ యూనిట్ ప్రాజెక్ట్.

జగన్‌రెడ్డి చేసిన పాపాల కారణంగా విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయింది. దీని పర్యవసానంగా వైసీపీ హయాంలో 10 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు. అంతటితో ఆగకుండా వారు అధికారం దిగిపోయిన తరువాత కూడా ట్రూ అప్ చార్జీల పేరిట మోత మోగిస్తున్నారు. అయితే విద్యుత్ ఛార్జీల మోతతో ఇబ్బంది పడే ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం ఇప్పుడు ప్రజలకు వరంలా మారింది. రెండేళ్ల క్రితం నుంచే ఈ పథకం అమల్లో ఉన్నప్పటికీ నాటి పాలకుల అనాలోచిత నిర్ణయం వల్ల ఏపీలో పనులు ఊపందు కోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజనరీ లీడర్ చంద్రబాబు ముందు చూపుతో సౌర విద్యుత్‌పై ఫోకస్ పెట్టారు. కేంద్ర సాయంతో ఇంటింటా సౌర వెలుగులు నింపేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. దీని వల్ల ఇంట్లో అవసరమైన విద్యుత్ వాడుకోవడంతో పాటు మిగులు విద్యుత్‌ను అమ్ముకునే వెసులు బాటు కూడా కల్పించనున్నారు.

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే అవకాశాలను వందకు వంద శాతం వాడుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలన్న ఆలోచనతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించడం లేక అసలు లేకుండా చేయాలనే విధానంతో సీఎం చంద్రబాబు రాష్ట్రంలో సౌర విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నారు. ప్రతీ ఇల్లు ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఆశయంతో ముందడుగు వేస్తు న్నారు. ఈ క్రమంలోనే కుప్పంలో వంద శాతం సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు



చేసి మిగతా ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నారు.

ఒకప్పుడు కరవు ప్రాంతంగా ఉన్న కుప్పంలో తొలిసారి ముఖ్యమంత్రి అయిన తర్వా త డ్రిప్ ఇరిగేషన్‌ను అక్కడ ప్రోత్సహించారు. దీంతో అక్కడ సిరులు పండుతున్నాయి. దాన్ని ఆదర్శంగా తీసుకున్న మరిన్ని ప్రాంతాల రైతులు డ్రిప్ ఇరిగేషన్‌ను పెట్టించుకుని కరవును పారద్రోలారు. అదే మోడల్‌ను చంద్రబాబు మరోసారి పీఎం సూర్యఘర్ ద్వారా అమలు చేస్తున్నారు. అక్కడ వందకు వంద శాతం సోలార్ ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించారు. పైలెట్ ప్రాజెక్టుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో భారీ ఎత్తున సోలార్ విద్యుత్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ మహా క్రతువును ప్రారంభిస్తున్నారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో అధికారులు ఇప్పటికే సర్వే చేపట్టారు. రూఫ్‌టాప్ ఉన్న 53,314 గృహాలకు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు జరుగుతుంది. ఈ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లకు సోలార్ పవర్‌తో కనెక్ట్ చేస్తారు. ఇక్కడ ఇళ్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే విద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయ సర్వీసులను సైతం సౌర విద్యుత్తులోకి మార్చే ప్రతిపాదన లు ఉన్నాయి. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రజల అవసరాలకు సరిపడా పోగా మిగులు విద్యుత్‌ను మళ్లీ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఇందుకోసం నెట్ మీటరింగ్ వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేయనున్నారు.

కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే ఈ పథకంలో కేంద్రం 60 శాతం ఖర్చు భరిస్తే మా కూటమి సర్కారు మరో 40 శాతం ఖర్చు చేయనుంది. నియోజకవర్గం మొత్తం సోలార్ విద్యుత్ పరిధిలోకి తీసుకురావాలంటే రూ.వెయ్యి కోట్లు ఖర్చు కానుంది. ఇప్పుడు కొంతమేర పెట్టుబడి పెట్టినా భవిష్యత్‌లో ప్రజలకు మేలు జరుగుతుందనే భావ న. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంటును పూర్తిస్థాయిలో వినియో గించుకోగలం అనే నమ్మకం కూడా ఉంది. ఇలాంటి ఆలోచన లేని నాటి జగన్ సర్కారు అసలు ఈ పథకమే తమకు అవసరం లేదని చెప్పి వెనక్కి పంపే ప్రయత్నం కూడా చేసిం ది. ఇది జగన్ అవగాహన రాహిత్యానికి, అనాలోచిత పాలనకు పరాకాష్ట.

ఈ పథకం ద్వారా కేవలం కుప్పంలో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ ప్రాంతాల్లోనూ పీఎం సూర్యఘర్‌పై అవగాహన కల్పిస్తున్నాము. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలపై భారం పడకుండా చూసేందుకు పీఎం సూర్యఘర్ ఎంతగానో మద్ద తుగా నిలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇచ్చే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ భారం ప్రభుత్వంపై పడుతోంది. వాళ్లందరినీ సోలార్ విద్యుత్ వైపు తీసుకురాగలిగితే ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుంది. అందుకే పీఎం సూర్య ఘర్ పథకంలో చేరేలా ప్రజలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇందుకోసం రాయితీలను కూడా కల్పిస్తుంది. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సౌరభాలు వెలిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీతంపేట మన్యంలో కూడా రానున్న రోజుల్లో సౌర వెలుగు కనిపించనున్నాయి. ఇప్పటికే అక్కడ ఎస్టీ, ఎస్టీ గ్రామాల్లో సర్వే చేసిన అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారు. పాలకొండ, సీతంపేట, వీరఘట్టం, భామిని మండలాల్లో 21,302 ఇళ్లపై సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చు కూటమి ప్రభుత్వం భరించనుంది.

తెలుగుదేశం పార్టీ ఎస్సీ, ఎస్టీ సోదరులకు ఇచ్చే ప్రాధాన్యత ఎక్కువే. ఇందులో భాగంగానే ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం అయిన కొండపిలోని తూర్పునా యుడుపాలెం గ్రామాన్ని కూడా త్వరలోనే సోలార్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశాము. అతి త్వరలోనే ఈ గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా మార్చేందుకు అడుగులు చకచకపడుతున్నాయి. అంతేగాకుండా ప్రకాశం జిల్లాలోని మరో రిజర్వుడు నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో ఉన్న ఎస్టీ గ్రామాలకు, తండాలకు, రిజర్వ్ జోన్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సౌర విద్యుత్‌ను పరిచయం చేయనున్నాం. ఈ ప్రయత్నం ద్వారా ఆయా ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరాను కూటమి ప్రభుత్వం అందించనుంది. అంతేగాకుండా ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై వంద శాతం సోలార్ యూనిట్లను అమర్చే క్రతువును రానున్న ఐదేళ్లలో పూర్తి చేయాలని భావిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోంది. ఒక్కో కిలో వాట్‌కు రూ.30 వేలు సబ్సిడీని కేంద్రం అందిస్తుంది. రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు అయితే రూ.78 వేలు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. అంటే మూడు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందు లో కేంద్రం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు పొందొచ్చు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకానికి డిసెంబర్ వరకు దాదాపు 1.45 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఇందులో టాప్‌లో గుజరాత్ ఉంది. తర్వాత స్థానం మహారాష్ట్రది. జగన్‌రెడ్డి చేతకానితనంతో ఏపీకి పీఎం సూర్యఘర్ ఊసే లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాల నుంచి దరఖాస్తులు ఆశించిన మేరకు రాలేదని కేంద్ర ప్రభుత్వం కూడా ఇటీవల ఓ నివేదికలో వెల్లడించింది. కానీ నేడు ప్రభుత్వం మారింది.. పరిస్థితులు మారాయి. పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌ను టాప్‌లో ఉంచాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగానే ముందు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపట్టారు.

**- విద్యుత్ మంత్రి**
**గొట్టిపాటి రవికుమార్**



## నేడు విజయవాడలో పాలిటెక్ ఫెస్ట్

### ముఖ్య అతిథిగా మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ సాంకేతిక విద్య విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం 3.00 గం.లకు విజయవాడ లబ్బీపేటలోని ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో పాలిటెక్ ఫెస్ట్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.



*ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి సోమవారం మర్యాదపూర్వకంగా శాప్ కార్యాలయంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడుని కలిశారు. కల్చర్ కమిషన్ మరియ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా యూత్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలనే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.*



# రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా నిబంధనలు సరళతరం

- కమిటీ ఏర్పాటు చేసి ముందుకు వెళతాం
- రెండురోజుల్లో భవన నిర్మాణాలకు కొత్త రూల్స్
- ఆన్‌లైన్‌లోనే అనుమతులు..త్వరలో మార్పులు
- నెలాఖరులోగా రెరా, టీడీఆర్ దరఖాస్తుల పరిషారం
- భవన, లేఅవుట్ల క్రమబద్ధీకరణపై అధ్యయనం చేస్తున్నాం
- రెరాలో గ్రీవెన్స్ స్పెషల్ డ్రైవ్‌లో మంత్రి నారాయణ

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ఊపందుకోవాలన్నదే సీఎం లక్ష్యమని, అందుకు అనుగుణంగానే నిబంధనలు సరళతరం చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రెరాలో అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని రెరా(రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా చైర్మన్ కన్నబాబు, రెరా సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు, ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్‌లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. భవనాలు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు ప్రకటనలుచూసి మోసపోకుండా చూడటమే రెరా లక్ష్యమన్నారు వెల్లడించారు. కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తప్పకుండా అమలుచేసేలా ముందుకెళుతున్నామని వివరించా రు. రెరాలో ఇప్పటి వరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయి.. కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు వచ్చాయి.. దీంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లైయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్లు వివరించారు. పెండింగ్ దరఖాస్తులు ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని,అయితే రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళతామని చెప్పిన ఆయన రెరా అను మతులు ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో బిల్డర్లు, డెవలపర్లతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు ఎంతోఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని.. అందుకు అనుగుణంగా భవన, లేఅవుట్ల అనుమతులను సరళతరంచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని, బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.



### నెలాఖరులోగా పెండింగ్ టీడీఆర్ బాండ్లు

తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్ల పాటు అన్ని చోట్లా బాండ్ల జారీ నిలిపివేశాం. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్‌లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామని మంత్రి తెలిపారు.గత మూడురోజులుగా ప్రతిరోజూ అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణపూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుం టామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండిం గ్‌లో ఉన్న వాటిలో 321 టీడీఆర్‌ల వెరిఫికేషన్ పూర్తయిందని.. మరో 501 టీడీఆర్‌ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలులో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50, కడపలో 46, విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్‌లలో మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. మొత్తంగా 822 టీడీఆర్‌లకు సంబంధించి నెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తిచేస్తామని వివరించారు. రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలావరకూ ఉన్నాయని చెప్పిన ఆయన ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక అవగాహన వచ్చిందని తెలిపారు. అలాంటి అనుమతులులేని లే అవుట్లలో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదా రులు అనేక ఇబ్బందులు పడక తప్పదని స్పష్టం చేశారు. మరోవైపు భవన, లేఅవుట్ల క్రమబద్ధీ కరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు.

### గల్ఫ్‌లో చిక్కుకున్న కదిరి మహిళకు
## అండగా నిలిచిన మంత్రి లోకేష్

- ఖతర్ నుంచి క్షేమంగా స్వస్థలానికి చేరిన షేక్ రషీద




అమరావతి (చైతన్యరథం) ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. తమ సమస్యలను, కష్టాన్ని తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. ఉపాధి కోసం ఖతర్ దేశానికి వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన శ్రీసత్యసాయి జిల్లా కదిరికి చెందిన షేక్ రషీదను రక్షించి, క్షేమంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరారు. బతుకుదెరువు కోసం ఖతర్ వచ్చిన తనను యజమాని అనేక చిత్రహింసలు పెడుతున్నాడని, కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశానికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకున్నప్పటికీ క్యాన్సిల్ చేశారని, పాస్‌పోర్ట్ కూడా లాక్కున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తనను ఎలాగైనా రక్షించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను వేడుకున్నారు. తక్షణమే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా రషీదను స్వదేశానికి రప్పించారు. సాయం అడిగిన వెంటనే స్పందించి స్వదేశానికి చేరేలా చొరవ చూపిన మంత్రి లోకేష్‌కు రషీద ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామితో మంత్రి టీజీ భరత్ భేటీ



అమరావతి (చైతన్యరథం): కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, ఉక్కుశాఖ కార్యదర్శితో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ సమావేశమయ్యారు. ఢిల్లీలో సోమవారం జరిగిన ఈ సమావేశంలో ఆర్సెలార్ మిట్టల్‌కు ఐరన్ ఖనిజం సరఫరాపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి ఎంతో సానుకూలంగా స్పందించారని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

ఈ ఒప్పందం సులభతరం చేయడంలో సహకరించినందుకు కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామికి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి డైనమిక్ నాయకత్వానికి, దార్శనికతకు ఈ ప్రగతి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా కృషి చేస్తామని టీజీ భరత్ చెప్పారు.

# క్రీడాకారుల భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట

- పాఠశాలస్థాయి నుంచే క్రీడాకారులను తయారుచేయాలి
- ఆ దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి
- అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ



విజయవాడ (చైతన్య రథం): క్రీడాకారుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పాఠశాల స్థాయినుంచే క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో విద్యా మంత్రి నారా లోకేష్ క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో అనిమిని మాట్లాడుతూ ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్, నేషనల్ గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆయా పోటీల నిర్వహణకు అన్ని జిల్లాల్లోనూ అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులు కల్పిస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రా క్రీడాకారులు రాణించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని, దానికి అనుగుణంగా విద్యా మంత్రి నారా లోకేష్ స్కూల్‌స్థాయి నుంచే క్రీడాకారులను తయారు చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికలు, జీవోలు తీసుకొచ్చారన్నారు. క్రీడాకారుల ప్రయోజనార్థం కేవీకేలు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. క్రీడా ప్రోత్సాహకాలను భారీగా పెంచడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 2శాతం నుంచి 3శాతానికి పెంచడం జరిగిందన్నారు. అలాగే నేషనల్స్ ఆడిన క్రీడాకారులందరికీ యూనిఫాం జాబ్స్ కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించాలని, తమకు కావాల్సిన క్రీడావసతులను కల్పించే విషయంలో ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని వివరించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా శాప్ పని చేస్తుందన్నారు.

చైతన్యరథం

# ప్రధానమంత్రికి ఘనంగా స్వాగతం చెబుదాం

- రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేద్దాం
- ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు




అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటనలో ప్రజలు పెద్దఎత్తున హాజరై ఘనస్వాగతం పలకాలని, రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 8వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం అధికారులతో సమీక్ష అనంతరం మీడియా సమావేశంలో హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్, శాసనసభ్యులతో కలిసి మంత్రి మనోహర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ పర్యటనలో జిల్లాకు 90 వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టులు మంజూరు చేసి, గ్రీన్ ఎనర్జీ, బల్క్ డ్రగ్ పరిశ్రమలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. జిల్లాకు పరిశ్రమల రాకలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రావాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని, రాష్ట్రప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియ జేయడానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తాయని తెలిపారు.

### కూటమి ప్రభుత్వంతో రైతుల కుటుంబాల్లో
## సంక్రాంతి సందడి: మంత్రి నాదెండ్ల

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతుల కుటుంబాలు సంక్రాంతి సందడితో కళకళలాడుతున్నామని రాష్ట్ర పౌరసరఫరా ల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల తెలిపారు.ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 4,15,066మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరించాం. వైసీపీ హయాంలో కేవలం 2లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైసీపీ హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. కొనుగోలు చేసిన వెంటనే నగదుజమచేసి రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చిందని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు.

# కబ్జాకోరుకు పోలీసుల అండ

- విచారణ చేయకపోగా స్టేషన్‌కు పిలిపించి కొట్టారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి గోడు
- పొలాన్ని ఆక్రమించిన అన్నా రాంబాబు బంధువు
- మహిళను నగ్నంగా ఫొటోలు తీసి బెదిరింపులు









మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బంధువు మోదాల శ్రీనివాసరావు అతని అనుచరులు అక్రమంగా తన జామాయిల్ తోటలోకి ప్రవేశించి తోటలోని జామాయిల్ చెట్లను నరికి అమ్ముకున్నారని ప్రకాశం జిల్లా అర్థవీడుకు చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తి సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. జామాయిల్ విలువ దాదాపు రూ.25 లక్షలు ఉంటుందని..అంతేకాకుండా తమను పొలంలోకి వెళితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వారి కబ్జా నుంచి తమ పొలాన్ని విడిపించి వారిపై చర్యలు తీసుకుని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పిం చా లని వినతిపత్రం అందజేశాడు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కార్పొరేషన్ల చైర్మన్‌లు కుడిపూ డి సత్తిబాబు, సజ్జా హేమలత అర్జీలు స్వీకరించారు.

– తాను స్నానం చేస్తున్న సమయంలో ఎదురింట్లో ఉంటున్న మాచర్ల పుష్ప అనే మహిళ తనను నగ్నంగా ఫొటోలు తీసి బెదిరించి రూ.50 లక్షల డబ్బులు, 80 సవర్ల బంగారం తీసుకుందని ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలానికి చెందిన ఓ మహిళ వాపోయింది. అంతటితో ఆగకుండా తన ఫొటోలను అడ్డుపెట్టుకుని తన బంధువులను బెదిరించి డబ్బులు తీసుకుంటుందని ఫిర్యాదు చేసింది. తాను ఆత్మహ త్య చేసుకునే పరిస్థితి వచ్చిందని.. మాచర్ల పుష్ప వెనుక ఆమె భర్త బ్రహ్మయ్య, కుమా రుడు వీరేంద్ర, అల్లుడు ఆనంద్‌బాబు ఉండి కావాలని ఈ పని చేయించారని ఆవేద న వ్యక్తం చేసింది. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని..విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకుంది.

– ఎస్టీ ఎరుకుల కులానికి చెందిన తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేశారని పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన మొగిలి నాంచారమ్మ ఫిర్యాదు చేసింది. దీనిపై గతంలో మంత్రి లోకేష్‌కు అర్జీ పెట్టుకోగా విచారణ చేపట్టాలని పోలీసులకు అధికారుల నుంచి ఆదేశాలు వెళ్లాయని, అయినా పోలీసులు కబ్జాకోరులకు అండగా ఉండి తమనే స్టేషన్ పిలిపించి కొట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. తమకు ఎటువంటి ఆస్తి లేదని బలవంతంగా కాగితాలు రాయించుకున్నారని వాపోయింది. దీనిపై ఉన్న తాధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

– తన తండ్రి ద్వారా తనకు వారసత్వంగా వచ్చిన భూమికి వైసీపీ నాయకులు నకిలీ పత్రాలు సృష్టించి రెవెన్యూ రికార్డులు మార్చేశారని కడప జిల్లా గోపవరం మండలం మడకలవారిపల్లి గ్రామానికి చెందిన వైకుంఠం రామకేశి ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా తమపై దాడి చేసి తన ఇంటిని కూల్చారని.. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా దాడి చేసిన వారికే అండగా ఉంటున్నారని వాపోయాడు. తమకు న్యాయం చేయాలని బాధితుడు నేతలకు మొరపెట్టుకున్నాడు.

– తాను ఉద్యోగ రీత్యా మరోచోట ఉండటంతో తన భూమిని వైసీపీకి చెందిన వారు దౌర్జన్యంగా ఆక్రమించుకోగా న్యాయస్థానానికి వెళ్లి స్వాధీనం చేసుకున్నానని, అయినా మళ్లీ తన భూమిని కబ్జా చేసి తన ఇంట్లోని సామగ్రిని దొంగిలించుకు పోయారని బాపట్ల జిల్లా నగరం మండలం ఘులివారపాలెంకు చెందిన పండా శ్రీధర్‌బాబు వాపోయాడు.

– నంద్యాల జిల్లా అవుకు మండలం శింగనపల్లె గ్రామానికి చెందిన శివ ప్రసాద్ రెడ్డి సమస్యను వివరిస్తూ తన తండ్రి ఆర్మీలో పనిచేస్తుండగా కర్నూలు జిల్లా కల్లూరు మండలం గణేష్ నగర్‌లో ఇచ్చిన ఫ్లాట్‌ను నాగేశేషు అనే వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని ఫిర్యాదు చేశాడు. అధికారులు తమకే ఆ ఫ్లాట్‌పై హక్కులు ఉన్నా యని తేల్చారని, దాంతో అక్కడ పూరిల్లు, కొట్టం వేసుకుని కాంపౌండు కట్టుకోగా.. దాన్ని నాగశేషు కూలగొట్టాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన నిమ్మగడ్డ రమేష్ తన సమస్యను వివరిస్తూ భీమా శ్రీను అనే వ్యక్తి తమ వద్ద పొలాన్ని కౌలుకు తీసుకుని దాన్ని కబ్జా చేయడానికి యత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. గెట్లను తొలగించిన దానిపై ప్రశ్నిస్తే తమపై దౌర్జ న్యానికి వచ్చాడని వివరించారు. అతనిపై చర్యలు తీసుకుని తమ భూమికి సరిహద్దు లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

– దుర్గి మండలం మంగాపురం తండాలో తన తల్లికి చెందిన ఆస్తి వారసత్వంగా తనకు రావాల్సి ఉండగా వైసీపీ సానుభూతిపరులు ఆక్రమించుకున్నారని పల్నాడు జిల్లా మాచర్ల మండలం విజయపురి సౌత్‌కు చెందిన ఎర్రపల్లి ముత్యాలమ్మ ఫిర్యాదు చేసింది. వారి కబ్జా నుంచి తనకు రావాల్సిన భూమిని విడిపించాలని వేడుకుంది.

– తన పేరు మీద ఉన్న భూమిని వైసీపీ సానుభూతిపరులు గోల్ల వీరన్న, పి.ఓబులేసు, పప్పు వీరాంజనేయులు అక్రమంగా వారి పేరుమీదకు ఆన్‌లైన్ చేసు కున్నారని అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఓబులేసు ఫిర్యాదు చేశాడు. ఆక్రమణపై ప్రశ్నిస్తే తనను చంపాలని చూస్తున్నారని వాపోయాడు. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– విజయనగరం జిల్లా గుర్ల మండలం దేవుని కణపాక గ్రామానికి చెందిన గౌరీ శంకర్ సమస్యను వివరిస్తూ గతంలో గిరిజనులైన తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని పక్క గ్రామ వైసీపీ సర్పంచ్ ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవంలేదని వివ రించాడు. అతనిపై చర్యలు తీసుకుని తమ భూమి కబ్జాకు గురికాకుండా సర్వే రాళ్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

చైతన్యరథం

# బీసీ హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- తొలుత 104 హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు
- విడతల వారీగా అన్ని హాస్టళ్లలో ఏర్పాటు
- బీసీ విద్యార్థుల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం
- జగన్ పాలనలో బీసీ విద్యార్థులకు దగా
- మోపిదేవి బీసీ హాస్టల్‌లో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి







మచిలీపట్నం/మోపిదేవి (చైతన్యరథం): బీసీ హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. కృష్ణా జిల్లా మోపిదేవి బీసీ బాలుర హాస్టల్‌లో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి సవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బీసీ హాస్టళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బీసీ హాస్టళ్లలో చదువుకునే పేద పిల్లలకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,110 బీసీ హాస్టళ్లు ఉన్నాయన్నారు. వాటిలో తొలి విడతగా 104 బీసీ హాస్టళ్లలో రూ.2 కోట్ల వ్యయంతో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన హాస్టళ్లలోనూ విడతల వారీగా ఈ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ కోసం హాస్టళ్లలో ఆధునాత హంగులతో ఓ డిజిటల్ రూమ్‌ను రూపొందించామన్నారు. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యం, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. కమ్యూనిటీ స్కిల్స్ పెంచేలా శిక్షణ ఇస్తామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లలో ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్యానల్ ద్వారా పలు సబ్జెక్టుల్లో సీనియర్ ఉపాధ్యాయులు, నిపుణుల బోధనలతో పాటు కంటెంట్ కూడా లభిస్తుందన్నారు. సబ్జెక్టుల వారీగా తమ సంశయాలను విద్యార్థులే స్వయంగా నివృత్తి చేసుకోవొచ్చునని మంత్రి సవిత తెలిపారు.

### హాస్టళ్ల అభివృద్ధికి నిధుల వెల్లువ

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం బీసీ హాస్టళ్లకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.13.10 కోట్లు కోట్లు మంజూరు చేశారన్నారు. వంట సామాగ్రి, పిల్లల ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు వంటి వస్తువుల కొనుగోలుకు రూ.18 కోట్లు అందజేశామన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన డైట్, కాస్మోటిక్ బకాయిలు చెల్లించామన్నారు. ప్రస్తుతం ఎప్పుటికప్పుడు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో ఉన్న 24 బీసీ హాస్టళ్లకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రూ.3.37 కోట్లు మంజూరు చేశారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో మంత్రి సవిత, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం నాణ్యతపై వారు సంతృప్తి వ్యక్తంచేశారు.

### హాస్టళ్లలో నిరంతర వెలుగులు

బీసీ హాస్టళ్ల విద్యార్థులకు నిరంతర వెలుగులు అందించడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లన్నింటిలో ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యుత్ నిలిచిపోయినా...హాస్టళ్లలో చీకటి అలుముకోకుండా ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు ఇన్వర్టర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో పాటు హాస్టళ్ల విద్యార్థుల భద్రతకు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తొలి విడతగా బాలికల హాస్టళ్లలో, తరువాత బాలుర హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీ హాస్టళ్లను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సకాలంలో డైట్ బిల్లులు రాకపోవడం తో, విద్యార్థులు అర్థాకలితో అలమటించారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే, బీసీ హాస్టళ్లకు నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, చంద్రబాబుతోనే బీసీలకు మేలు కలుగుతుందని స్పష్టం చేశారు అంతముందుకు బీసీ హాస్టల్‌కు వచ్చిన మంత్రి సవితకు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి హాస్టల్ లో మంత్రి సవిత కలియతిరిగారు. వంట గది, మరుగు దొడ్లు, విశ్రాంతి గదులను, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు.

### ఆకట్టుకున విద్యార్థి ఇంగ్లీష్ స్పీచ్

బీసీ హాస్టల్ తొమ్మిదో తరగతి విద్యార్థి కె.కళ్యాణ్ అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడిన విధానం మంత్రి సవిత, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సహా ఆహూతులను ఆకట్టుకుంది. తనను పరిచయం చేసుకుంటూ, రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని విద్యార్థి చక్కటి ఆంగ్లంలో వివరించాడు. అనంతరం విద్యార్థి కళ్యాణ్ ను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు, ఎంపీపీ దుర్గావాణి, జెడ్పీటీసీ మల్లికార్జునరావు, బీసీ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జగన్ పాలనలో బీసీ విద్యార్థులకు దగా

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, ఐదేళ్ల జగన్ పాలనలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నా బీసీలు అంటూనే వెనుకబడిన తరగతులను జగన్ మోసం చేశారన్నారు. డైట్ బిల్లులు కూడా చెల్లించకుండా హాస్టళ్ల విద్యార్థులను ఇబ్బందుల పాల్చేశారన్నారు. చివరికి హాస్టళ్ల మరమ్మతులకు కూడా నిధులు మంజూరుచేయలేదన్నారు. దీంతో హాస్టళ్లలో పాడైపోయిన బల్బులు కూడా వేసుకోలేని దుస్థితి నెలకొందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టల్ విద్యార్థులకు బకాయిపడిన డైట్ బిల్లులు మంజూరు చేశారన్నారు. హాస్టళ్లలో మరమ్మతులకు నిధులు విడుదల చేశారన్నారు.

## అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేయండి


*- వాల్మీకి, బోయ కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు విప్ కాలవ సూచన*



అమరావతి (చైతన్యరథం): వెనుకపడ్డ వాల్మీకి, బోయ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర వాల్మీకి, బోయ కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. విజయవాడలోని వెనుకపడ్డ తరగతుల సంక్షేమభవన్లో సోమవారం వాల్మీకి, బోయ, కురుబ రాష్ట్ర కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులచే కాలవ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో వాల్మీకి– బోయలు కడు పేదరికంలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి చేయుతనివ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్‌లకు తమపై ఉన్న ప్రత్యేక అభిమానం, నమ్మకంతో రాష్ట్ర పదవులకు ఎంపిక చేశారన్నారు.

సభ్యులుందరూ తమ విధులపట్ల అంకితభావంతో పనిచేసి మనపై ఉంచిన నమ్మకాన్ని తప్పక నిలబెట్టాలన్నారు. వాల్మీకి, బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలనే దశాబ్దాల ప్రతిపాదనపై చంద్రబాబు నాయకత్వంలోని గత టీడీపీ ప్రభుత్వంలోనే రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలో వచ్చిన జగన్ ప్రభుత్వం ప్రాంతాల వారీగా చిచ్చుపెట్టి ఈ ప్రతిపాదన తొక్కిపెట్టిందని విమర్శించారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలోనూ ఎన్డీయే బలపర్చిన కూటమి పార్టీలే అధికారంలో ఉన్నందున ఎస్టీల్లో చేర్చాలనే న్యాయమైన సమస్యపై తప్పక సానుకూల నిర్ణయం లభించే వీలుందన్నారు. సభ్యులు ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లి సఫలీకృతమైయ్యేలా చేస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు.

## ఈడీ విచారణకు విజయసాయి రెడ్డి



హైదరాబాద్: వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టుకు సంబంధించిన కేసులో బషీర్‌బాగ్ లోని ఈడీ కార్యాలయంలో జరిగిన విచారణకు ఆయన హాజరయ్యారు. కాకినాడ సెజ్, కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ షేర్ల బదలాయింపుపై అధికారులు ఆయన్ని ప్రశ్నించారు. షేర్లకు సంబంధించి నగదు బదిలీలపైనా ఆరా తీశారు. వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డిని ఈ కేసులోనే గతంలో ఈడీ విచారించింది. ఆయన ఇచ్చిన వివరాల ఆధారంగా విజయసాయి రెడ్డిని తాజాగా విచారించింది.

వైసీపీ హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాడివాడ సెజ్ (కేసెజ్)లోని రూ.3,000 కోట్ల విలువైన షేర్లను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఎంపీ విజయసాయి రెడ్డికి గతంలోనే నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని సూచించింది. పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన హజరుకాలేదు. దీంతో మళ్లీ నోటీ సులు ఇవ్వడంతో విజయసాయిరెడ్డి సోమవారం విచారణకు హాజరయ్యారు.

### సమన్వయంతో పనిచేసి

# ప్రధాని పర్యటన విజయవంతం చేద్దాం



- కూటమి నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విశాఖలో సమన్వయ కమిటీ సమావేశం
- పర్యటన ఏర్పాట్లపై ఐదు కమిటీల నియామకం

అమరావతి (చైతన్యరథం): విశాఖలో ఈ నెల 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను దిగ్విజయం చేయాలని కూటమి నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం ప్రారంభమయింది. గత ఐదేళ్ల విధ్వంసపాలనలో చతికిలపడిన అభివృద్ధి నేడు వేగంగా పుంజుకుంటోంది. వచ్చిన ఏ అవకాశం వదలకుండా అటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటు మంత్రి నారా లోకేష్.. పెట్టుబడులు రప్పించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తూ, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో కంపెనీలను నెలకొల్పేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా వివిధ కంపెనీల ప్రారంభోత్సవానికి ఈ నెల 8న దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశాఖలో పర్యటించనున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం కూటమి నేతలతో పల్లా శ్రీనివాస్ విశాఖలో సోమవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల రోడ్ షోతో పాటు సభ నిర్వహణపై చర్చించారు. రోడ్ షోకు అధికంగా జనాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి భద్రతా లోపాలు తలెత్తకుండా, ప్రజలెవ్వరూ ఇబ్బందులు పడకుండా ఉండేలా చూసుకోవాలని కోరారు. భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని సూచించారు. సుమారు మూడు లక్షల మంది సభకు హాజరయ్యేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటనకు అంత్యంత ప్రాధాన్యతనివ్వాలని కోరారు. కూటమి నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా ఉండేందుకు 5 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానికి ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికేందుకు ఒక కమిటీ, రోడ్ షో, సభకు ఆహ్వానం పలికేందుకు అలాగే వీడ్కోలు పలికేందుకు ఇలా ఐదు కమిటీలను నియమించినట్లు తెలిపారు. ప్రధాని విశాఖ పర్యటన దిగ్విజం చేసేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, ఎంపీలు సీఎం రమేష్, భరత్, ఎమ్మెల్యేలు విష్ణువర్ధన్ రాజు, నల్లమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో వంద రోడ్లు

**- మంత్రి సంధ్యారాణి ఘనత**

పార్వతీపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో వంద రోజుల్లో వంద రోడ్ల పనులు ప్రారంభించి పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది. నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించాలనే కృతనిశ్చయంతో ఎమ్మెల్యేగా నియోజక వర్గాన్ని ముందుకు నడిపిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకున్నారు. సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడానికి 'పల్లె పండగ' పథకం కింద వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారు. సాలూరు, పాచి పెంట, మక్కువ మండలాల్లో రూ.3.57 కోట్లతో వందరోజుల్లో వంద పనులు విజయవంతంగా పూర్తి చేశారు. వీటితోపాటు గర్భిణుల సహాయకుల కోసం రూ.10.80లక్షలతో అదనపు వసతి గృహాన్ని నిర్మించి ఇప్పటికే ప్రారంభించారు. సాలూరు వంద పడకల ఆసుపత్రి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పాచిపెంటలో రూ.1.80 కోట్లతో నిర్మించి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు అదనపు వసతి కల్పించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత డిసెంబర్ 20న ప్రారంభోత్సవం చేసిన 19 పనుల్లో ఐదు రోడ్డు పనులు సాలూరు నియోజకవర్గానికి చెందినవే ఉన్నాయి.

సోమవారం మక్కువ మండలంలో నిర్మించిన 35 సీసీ రహదారులను కాశీపట్నంలో మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్నీ మంచి రోజులేనన్నారు. వంద రోజుల్లో వంద రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుంతలతో రోడ్లు దారుణమైన స్థితిలో ఉన్నాయని, అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పల్లెలు, పట్టణాలు తేడా చూడకుండా తారు రోడ్డు, సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామకమిటీలు ఏకగ్రీవంగా కోరుకున్న విధంగానే రోడ్ల నిర్మాణం పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో మక్కువ మండపంలో 35 రోడ్లు, సాలూరు మండలంలో 22, పాచిపెంట మండలంలో 27 రోడ్లు, మెంటాడ మండలంలో 20 రోడ్లతో కలిపి మొత్తం 102 రోడ్ల నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సుమారు రూ.5 కోట్లతో 100 రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. పది కోట్ల రూపాయలతో ఐదు బీటీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ఇంకా ఎక్కడైనా రోడ్లు లేని ప్రదేశాలు ఉంటే అక్కడ కూడా రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. సాలూరు నియోజకవర్గంలో సుమారు ఎనభై కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసామని తెలిపారు. రూ.70 కోట్లతో నియోజకవర్గంలో కొత్తగా 110 అంగన్వాడీ సెంటర్లను ఏర్పాటు చేసి, 63 అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి స్థానిక నాయకులు కూడా సహకరించాలని ఆమె కోరారు. మక్కువ మండలానికి కోటి ఇరవై లక్షల రూపాయలతో 11 రోడ్లు మంజూరు చేయిస్తే, నేటికీ రోడ్లు ప్రారంభించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా మన రాష్ట్రం నాలుగు వేల రూపాయల పింఛన్ ఇస్తోందని తెలిపారు. పేద, వృద్ధుల, వికలాంగుల కష్టం తెలిసిన మనిషి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. ఈ సందర్భంగా కాశీపట్నం కేజీబీవీ పాఠశాలను మంత్రి సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంపీడీవో డీడీ స్వరూప రాణి, పంచాయితీ రాజ్ డీఈ చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు లేవు

- అయినా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- కేసులు నమోదైన రాష్ట్రాల నుండి వివరాలు తెలుసుకోవాలి
- ముందస్తు చర్యల కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశం



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీలో ఇప్పటివరకూ హెచ్ఎంపీవీ కేసులు నమోదు కానందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో హెచ్ఎంపీవీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారుల్ని మంత్రి ఆదేశించారు. ఆయా రాష్ట్రాల్లో తీసుకుంటున్న చర్యల్ని గురించి అక్కడి వైద్య, ఆరోగ్య శాఖల కార్యదర్శులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలని స్పెషల్ సీఎస్ కృష్ణబాబును ఆదేశించారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు విశాఖపట్నంలో ఉన్న మంత్రి సత్యకుమార్ అక్కడి నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఉన్న 10 ఐసీఎంఆర్, 9 వీడీఆర్ఎల్ ల్యాబుల్ని సన్నద్ధం చేసుకోవాలని సూచించారు. అవసరాన్నిబట్టి టెస్టులకు కావాల్సిన కిట్లు, యాంటీ వైరల్ మందుల లభ్యతపై అంచనాలు తయారుచేసుకోవాలన్నారు. పరిస్థితిని బట్టి ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవాలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై విధివిధానాల్ని రూపొందించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో తాజా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, కమిషనర్ వాకాటి కరుణ, ఏపీఎంఎస్ ఐడీసీ ఎండీ డాక్టర్ ఏ సిరి, డీఎంఈ డాక్టర్ నరసింహం, డీహెచ్ డాక్టర్ పద్మావతి ఏపీ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



# త్వరితగతిన క్రీడాభివృద్ధి పనులు



- సమర్థవంతంగా శాప్ విధుల వినియోగం
- ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి
- అధికారులతో శాప్ చైర్మన్ రవినాయుడు

విజయవాడ (చైతన్యరథం): క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) అధికారులు సమర్థ వంతంగా పనిచేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించే విధంగా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేయడమే సీఎం చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా సమష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.

### శాప్ చైర్మన్ చొరవతో క్రీడాకారిణికి ఎన్ఆర్ఐ సెల్ ఆర్థికప్రోత్సాహం

క్రీడారంగంలో సరికొత్త అధ్యయనానికి శాప్ చైర్మన్ రవినాయుడు శ్రీకారం చుట్టారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న క్రీడాకారులకు ఎన్ఆర్ఐల ప్రోత్సాహం లభించే విధంగా చొరవ చూపిస్తున్నారు. ఈ క్రమంలో నెల్లూరుకు చెందిన ఇంటర్నేషనల్ పారా అథ్లెట్ భవానీకి ఆర్థికప్రోత్సాహం అందించాలని టీడీపీ ఎన్ఆర్ఐ సెల్‌ను రవినాయుడు కోరారు. రవి నాయుడు వినతికి ఎన్ఆర్ఐ సెల్ వెంటనే స్పందించి రూ.లక్ష విరాళం అందించింది. ఎన్ఆర్ఐ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్ రాజశేఖర్, దాత లగడపాటి సుబ్బారావు సోమవారం శాప్ చైర్మన్ రవినాయుడు సమక్షంలో పారా అథ్లెట్ భవానీకి రూ. లక్ష ఆర్థికసాయం అందజేశారు. దాతలకు అథ్లెట్ భవానీ కృతజ్ఞతలు తెలియజేసింది.



# పండుగకు ప్రత్యేక బస్సులు... 9 నుంచి అందుబాటులోకి



విశాఖపట్నం (చైతన్యరథం): సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని జనవరి 9 నుంచి దూర ప్రాంతాలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడుపుతామని విశాఖపట్నం డిపో మేనేజర్ కె. గంగాధరరావు తెలిపారు. గత ఏడాది విశాఖపట్నం డిపో నుంచి 156 సర్వీసులు తిప్పామన్నారు. వాటి ద్వారా ఆర్టీసీకి రూ.54 లక్షల వరకు ఆదాయం సమకూరిందన్నారు. ఈ ఏడాది కూడా సుమారు 150 బస్సులు నడుపుతామని, రద్దీని బట్టి మరిన్ని సర్వీసులు పెంచే ఆలోచనలో ఉన్నామన్నారు. ఈ ఏడాది హైదరాబాద్కు 40, విజయవాడకు 60, రాజమహేంద్రవరం, కాకినాడ ప్రాంతాలకు రద్దీని బట్టి 50 సర్వీసులు తిప్పుతామని పేర్కొన్నారు. మద్దిలపాలెం సిటీ డిపో నుంచి కూడా సంక్రాంతికి ప్రత్యేక సర్వీసులు ప్రారంభమవుతాయని డిపో మేనేజర్ సంబాళ్ల అరుణకుమారి తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్లాల్సిన అవసరం లేకుండా డిపో నుంచి ప్రతి పది, పదిహేను నిమిషాలకు ఒక బస్సు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలైన శ్రీకాకుళం, టెక్కలి, పలాస, పాలకొండ, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, విజయనగరంతోపాటు కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాలకు అదనపు సర్వీసులు నడుస్తాయన్నారు. డిపో నుంచి గత ఏడాది 126 అదనపు సర్వీసులు నడపగా, అదనంగా రూ.8లక్షల ఆదాయం సమకూరిందన్నారు. ఈ ఏడాది అదనంగా 150 బస్సులు నడిపే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. ఆయా బస్సులకు ఆన్లైన్లోనూ టికెట్లు అందుబాటులో

# సంక్రాంతి రద్దీ దృష్ట్యా శ్రీకాకుళం వరకు ప్రత్యేక రైళ్లు



శ్రీకాకుళం (చైతన్యరథం): సంక్రాంతి రద్దీ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల మధ్య పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే శాఖ ఇప్పటికే ప్రకటించింది. దీనికి అదనంగా మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడపున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సోమవారం ప్రకటించింది. కాచిగూడ – శ్రీకాకుళం రోడ్‌కు జనవరి 11, 15వ తేదీలు, శ్రీకాకుళం రోడ్ – కాచిగూడకు జనవరి 12, 16 తేదీల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. అలాగే చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్‌కు జనవరి 8వ తేదీన ఓ ప్రత్యేక రైలును నడపనుండగా.. శ్రీకాకుళం రోడ్ – చర్లపల్లికి జనవరి 9న మరో ప్రత్యేక రైలును నడపనున్నట్ల తెలిపింది. ఈ ఆరు ప్రత్యేక రైళ్లకు సంబంధించిన బుకింగ్ ప్రారంభమయ్యింది. కాచిగూడ– శ్రీకాకుళం రోడ్ మధ్య నడిచే ప్రత్యేక రైళ్లు, మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ ప్రత్యేక రైలులో అన్ని 3 ఏసీ కోచ్‌లు ఉంటాయి. అలాగే చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్ మధ్య నడిచే ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 1 ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని రైల్వే శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# విదేశాల్లోనూ తెలుగు సంస్కృతిని చాటి చెప్పేలా పండుగలు



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగు సంస్కృతిని చాటి చెప్పేలా విదేశాల్లోనూ పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మలేసియాలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం విదేశాలకు వచ్చి స్థిరపడినా మన సంప్రదాయాలను గౌరవిస్తూ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో విదేశాల నుంచి వేలాదిగా తరలి వచ్చి ఓట్లు వేసి కూటమి విజయానికి కృషి చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సమస్యలున్నా స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు గంటా చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మలేసియా మా అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

# తర్వలోనే అందుబాటులోకి రైతు బజారు : కేఎస్ఎన్ఎస్‌రాజు

విశాఖపట్నం (చైతన్యరథం): పట్టణంలో రైతు బజారు నిర్మాణం ఫిబ్రవరి నాటికి పూర్తి చేసి రైతులకు, వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. ఇక్కడ అసంపూర్తిగా వున్న రైతు బజారు భవనాల నిర్మాణ పనులను ఆయన ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు బజారు నిర్మాణం పూర్తికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తామని చెప్పారు. ఫిబ్రవరినాటికి అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు, చిరువ్యాపారులకు దుకాణాలు కేటాయిస్తామన్నారు. దీనిని మోడల్ రైతు బజారుగా తీర్చిదిద్దుతామన్నారు. పట్టణంలో పంచాయతీ దుకాణాల పైభాగంలో కూడా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే ఆలోచన ఉందని తెలిపారు. ఆయన వెంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, పప్పు శ్రీనివాసరావు, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతి




రాజాం (చైతన్యరథం): కొద్దిసేపట్లో ఇంటికి చేరతాడనగా నిండు ప్రాణాన్ని మృత్యువు బలితీసుకుంది. మండలంలోని రాజయ్యపేట వద్ద ఆదివారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో కొండంపేటకు చెందిన టీడీపీ నాయకుడు గుడివాడ ఉత్తరకుమార్ (55) అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. సొంత పనిపై వేరేచోటకు వెళ్లి తిరిగి స్వగ్రామం వస్తుండగా రహదారిపై కలప లోడుతో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును చీకట్లో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఏఎస్సై జనార్ధనరావు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కలపలోడుతో ట్రక్కును చీకట్లో పార్కింగ్ చేసి ఇంజినును తీసుకెళ్లాడు. చీకటిలో ట్రక్కు కనిపించక ప్రమాదానికి దారితీసింది. టీడీపీ నాయకుడుగా అందరికీ సుపరిచితుడైన ఉత్తరకుమార్ పార్టీ బలోపేతానికి గ్రామంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కొద్ది సేపట్లో భోజనానికి వస్తున్నానని చెప్పిన భర్త.. అంతలోనే అనంతవాయువుల్లో కలిసిపోయాడని తెలిసి భార్య కుసుమకుమారి కన్నీరుమున్నీరయ్యారు. వీరికి యశ్వంత్, వివేక్ పిల్లలున్నారు. స్థానిక టీడీపీ నేతలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఎన్టీఆర్ 'విశ్వతేజ' పుస్తకం విడుదల



ఒక యుగానికి పురుషుడు ఎన్టీఆర్ అని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. స్థానిక ఎస్‌వీడీ కల్యాణ మండపంలో విశ్వతేజ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాజకీయ జీవితంపై పాలకొండ పట్టణానికి చెందిన విశ్రాంత గ్రంథాలయ ఆచార్యుడు కనపాక చౌదరినాయుడు 'విశ్వతేజ' పుస్తకాన్ని రచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కళా వెంకటరావు పాల్గొని మాట్లాడారు. ఎన్టీఆర్ అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించి విశ్వతేజ అనిపించుకున్నారని కొనియాడారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, సురంగి మోహన్‌రావు, డీవీ ప్రసాద్, శ్యాంప్రసాద్, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, గంటా సంతోష్‌కుమార్, సీఎల్ నాయుడు, బుడితి అప్పలనాయుడు, వాసునాయుడు, గంగునాయుడు, పాలవలస సత్యంనాయుడు, బొరోతు శంకరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌కు సంబంధించిన రాజకీయ, సినీ చరిత్రకు సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు.

# మన్యంలో తగ్గని చలి... 4.5 డిగ్రీలుగా నమోదు



మన్యం (చైతన్యరథం): మన్యంలో చలి తీవ్రత తగ్గడం లేదు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. జి.మాడుగులలో 4.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం వేళల్లో దట్టంగా పొగమంచు కురుస్తుండగా, సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి అధికమవుతున్నది. ఉదయం పది గంటల వరకు దట్టంగా పొగమంచు కమ్మేయడంతో వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించగా, చలిని తట్టుకోవడానికి పలువురు చలి మంటలు కాగుతూ ఉపశమనం పొందుతున్నారు. మన్యంలో గత ఆరు రోజులుగా సింగిల్ డిజిట్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత ఆదివారం జి.మాడుగులలో 4.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, డుంబ్రిగుడలో 5.1, జికేవీధిలో 5.7, అరకులోయలో 6.5, పెదబయలు, హుకుంపేటలో 7.4, ముంచంగిపుట్టులో 8.4, అనంతగిరిలో 8.6, చింతపల్లిలో 9.1 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో అన్న క్యాంటీన్‌లు

● కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట (చైతన్యరథం): అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ వెల్లడించారు. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ వద్ద సోమవారం పేదలకు భోజనం అందజేశారు. రాజస్థాన్‌కు చెందిన మార్వాడి కుటుంబ సభ్యులైన జితేందర్, రాజ్ పురోహిత్‌ల తల్లి రక్మ దేవి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త పిరా లాలాజీ, వారి కుమారులు జాలం సింగ్, జీతు సింగ్, మనుమలు భరత్ సింగ్ చింటూ, నిఖిల్ కుమార్‌ల ఆర్థిక సాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్న క్యాంటీన్‌కు కార్యకర్తలు, దాతల సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ వారం జాలం సింగ్, జీతూ సింగ్ ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తొందరలోనే జగ్గంపేటలో కూడా అన్నక్యాంటీన్ ఏర్పాటు చేస్తుందని అప్పట వరకు ఈ అన్న క్యాంటీన్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, నీలం శ్రీను, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, పైడిపాల సూరిబాబు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, అల్లు అంజిబాబు, మార్వాడి బంధువులు మోతిలాల్ తేజరాం, భరత్ మాలి, బెరరామ్ చౌదరి, చంపలజి హితేష్, రాజ్ రోహిత్, ఛగన్నాలమాలి, మార్వాడి బంధువులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ముందుకు సాగిన స్టెల్లా



కాకినాడలో నిలిచిపోయిన స్టెల్లా నౌకకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సోమవారం తెల్లవారుజామున పశ్చిమ ఆఫ్రికాకు నౌక బయలుదేరి వెళ్లిపోయింది. దాదాపు 55 రోజులుగా కాకినాడ పోర్టులో 'స్టెల్లా ఎల్' నౌక నిలిచిపోయిన విషయం తెలిసిందే. నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశంలో కొటోనౌ పోర్టుకు బయల్దేరేందుకు కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ అనుమతిచ్చారు. గతేడాది నవంబరు 11న స్టెల్లా నౌక బియ్యం లోడింగ్ కోసం కాకినాడ తీరానికి వచ్చింది. అయితే నౌకలోకి 32,415 టన్నులు లోడవగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు నవంబరు 27న గుర్తించారు. రేషన్ బియ్యం దించేసి మిగిలిన సాధరణ బియ్యం లోడింగ్ చేసుకుని స్టెల్లా నౌక వెళ్లిపోయింది. గత ఏడాది నవంబర్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించగా.. స్టెల్లా నౌకలో రేషన్ బియ్యం ఉండటాన్ని గుర్తించారు. ఈ వార్త అప్పట్లో పను సెంచలనంగా మారింది. వెంటనే స్టెల్లా నౌకను సీజ్ చేయాల్సిందిగా అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు




కొవ్వూరు (చైతన్యరథం): రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత తెలిపారు. మండలంలోని మలకపల్లి సొసైటిలోని ఎరువుల నిల్వలు, పలు దస్త్రాలనుఐ లను ఆమె సోమవారం సాయంత్రం పరిశీలించారు. రైతులకు ఎరువులు సరఫరా చేసే క్రమంలో రైతు వివరాలు, ఆధార్ నంబరు ఆధారంగా సరఫరా చేయాలన్నారు. సాగు విస్తీర్ణం మేరకు ఎరువులను వినియోగించాల్సి ఉంటుందన్నారు. 560 బస్తాల యూరియాను రైతులకు విక్రయించారన్నారు. అవసరం మేరకు బఫర్ స్టాక్ ముందుకు ఇండెంట్ పెట్టి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రుచిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు

● అవినీతి పితామహులు జగన్, జగ్గిరెడ్డి

● వైసీపీ అవినీతిని భరించలేకే కూటమికి భారీ విజయాన్ని ఇచ్చారు : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి,కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు.ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు.ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు.ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా కలుసుకుంటామని పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చి కోట్లు కొల్లగొట్టారని,నేడు ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వెళు_ంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి అవినీతి కళ్లకు అవినీతిలా కనిపిస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు.రాష్ట్రంలో జగన్,కొత్తపేటలో జగ్గిరెడ్డి అవినీతి భరించలేక ప్రజలు రాష్ట్రంలో కూటమి పార్టీలకు,నియోజకవర్గంలో తనకు భారీ మెజారిటీ విజయాన్ని అందించారని సత్యానందరావు తెలిపారు.ఇకనైనా తప్పుడు ఆరోపణలు,ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలు ఓ వేదిక : టీజీ



పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ హయాంలో వెనక్కు వెళ్లిన పరిశ్రమలన్నిటినీ రాష్ట్రానికి తిరిగి తీసుకొస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యాన ఆదివారం రాత్రి దాత, మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంత్యుత్సవాల ముగింపు సభ నిర్వహించారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, నిమ్మలతో కలిసి సత్యనారాయణమూర్తి చిత్రపటానికి టి.జి.భరత్ పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో కలిసి రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్యులు ఆర్తులను ఆదుకోవడంలో ముందుంటారని, రాజకీయంగా మాత్రం వెనకబడి పోయారన్నారు. మంత్రి నిమ్మలకు నిత్యం ఏదొక కార్యక్రమం నిర్వహించకుంటే నిద్రపట్టదని శ్రీనివాసవర్మ ప్రశంసలతో ముంచెత్తారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలు ఓ వేదిక అని.. ఆర్యవైశ్యులు పెద్దఎత్తున రాజకీయాల్లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

# అపర భగీరథుడు చంద్రబాబు : ఎస్వీఎస్ఎన్ వర్మ

పిఠాపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథుడని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి పిఠాపురంలో శంకుస్థాపన చేసి ఎనిమిదేళ్లయిన సందర్భంగా ఆదివారం స్థానిక పాదగయ క్షేత్రం పైలాన్ నిర్మాణ స్థలం వద్ద వేడుకలు నిర్వహించారు. అధిక దిగుబడులు సాధించిన రైతులను సత్కరించారు. ధాన్యం బహూకరించి చంద్రబాబుకు అందించాలని వర్మను కోరారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పాదయాత్ర చేసిన చంద్రబాబు గుర్తించారని వర్మ అన్నారు. సీఎం అయ్యాక తొలుత పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి రూ.1750 కోట్లు ఇచ్చి శంకుస్థాపన చేశారన్నారు. వైకాపా అధికారం చేపట్టాక పథకాన్ని మూసేయడంతో అయిదేళ్లలో రైతులు రూ.300 కోట్లు నష్టపోయారన్నారు. పిఠాపురం స్థానం త్యాగం చేసినందుకు చంద్రబాబు, లోకేశ్‌ను తాను పదవి అడగలేదని, రైతుల కష్టాలు తీర్చాలని కోరానని పేర్కొన్నారు. గంగాధర్, సత్యానందరెడ్డి, దేవేంద్రుడు, రాజుబాబు, నగేష్, శ్రీనుబాబు, శ్రీను, ప్రసాద్, చైతన్యరాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలు గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదు

## •బొల్లాపల్లిలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రజాదర్బార్‌కు విశేష స్పందన



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో మేనిఫెస్టోలు, హామీల అమలుపై మాట్లాడే నైతిక అర్హత జగన్, వైసీపీకి ఏమాత్రం లేదని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు ఇవ్వాలన్నా... వాటిని అమలు చేయాలన్నా అది సీఎం చంద్రబాబు, ఎన్డీయే ప్రభుత్వానికే చెల్లుతుందని స్పష్టం చేశారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని అమల్లోకి వచ్చాయని, చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తొలిరోజే రూ.3 వేలుగా ఉన్న పెన్షన్ రూ.4వేలుకు పెంచారని, జగన్‌లా 250 చొప్పున పెంచుకుంటూ 4ఏళ్ల సాగదీయలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షలమందికి పెన్షన్లు అందిస్తామని గర్వంగా చెప్పగలమన్నారు. బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జీవీ ఆంజనేయులు సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. అర్జీదారుల సమస్యలు వింటూ వినతులు స్వీకరించి భరోసా కల్పించారు. వివిధ సమస్యలపై 236 మంది అర్జీలు అందచేయగా ఆయన వాటిని ఓపికగా పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అర్జీలు తిరిగి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ... ఇచ్చినమాట ప్రకారం మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నక్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దు, చెత్తపన్ను రద్దు వంటి వాటిని సమర్ధవంతంగా అమలు చేశామన్నారు. ఈ జూన్ లోపే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్తే అంతమందికి రూ.15వేల చొప్పున తల్లికి వందనం అంది తీరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఏప్రిల్ 1 నుంచి కోటి 43 లక్షల పేద కుటుంబాలకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని అమలుచేయబోతున్నామని జీవీ తెలిపారు. పోలవరం నిర్వాసితులపై ఇప్పుడు మాట్లాడుతున్న జగన్... తన ఐదేళ్ల పాలనలో ఏం చేశారని నిలదీశారు. చంద్రబాబు సీఎం అయిన 6 నెలల్లో పోలవరం నిర్వాసితులకు దాదాపు రూ.1,000 కోట్లు పరిహారం వారి ఖాతాల్లో జమ చేశారని, నిర్వాసితుల్లో ఒక్కొక్క కుటుంబానికి అర్హతలను బట్టి రూ.10లక్షల నుంచి రూ.40లక్షల వరకు పరిహారం అందించి ఆదుకున్నారని పేర్కొన్నారు.

జగనన్న కాలనీలు కట్టిస్తామని, ఏడాదికి 5 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారని, కనీసం ఊరికి 25 ఇళ్లు కట్టించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎక్కడైనా ఒక్క రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని, ఒక్కరికి కూడా రాయితీపై రుణాలు ఇవ్వలేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డికి టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వ మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, గ్రామసీమల అభివృద్ధికి రూ.4,600 కోట్లు ఇచ్చారని, ఆనాడు జగన్ పాలనలో స్థానిక సంస్థల నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సభ్యత్వ నమోదులో సరికొత్త రికార్డు

## •హర్షం వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): అమ్మఒడిలో కోతలు వేసిన వైసీపీ ప్రభుత్వం... ఇప్పుడు తల్లికి వందనం గురించి అసత్య ప్రచారం చేయటం దారుణమని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విధంగా 1 కోటి సభ్యత్వాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించబోతున్నామని గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం గుంటూరు జిల్లా కోర్ట్ వద్ద టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడ ఉంటే, తెలుగుదేశం పార్టీ అక్కడ ఉంటుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమము ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ మరియు ఢిల్లీలో కూడా జరుగుతున్నాయి అంటే పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు అనేందుకు నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వాలు జరుగుతున్నాయని, శాశ్వత సభ్యత్వాలు కూడా అధికంగా జరిగేందుకు కృషి చేస్తున్నామని,న్యాయవాదులు సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకొని వెళ్తున్నదని సూపర్ హిట్ దిశగా సూపర్ సిక్స్ హామీలు అమలు జరుగుతున్నాయని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంపై బ్లూమీడియా, వైసీపీ సోషల్ మీడియా, వైసీపీ నేతలు విష ప్రచారం చేయడం తగదన్నారు. నాడు జగన్ ప్రభుత్వం అమ్మఒడిని అందరికి ఇస్తామని ఒక్కరికే పరిమితం చేశారని, స్కూల్ నిర్వహణ పేరుతో కోతలు వేసి, పంగనామాలు పెట్టిన వారు... ఈ రోజు అసత్య ప్రచారం చేయటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.

# సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి కావాలి



చిలకలూరిపేట (చైతన్యరథం): సంక్రాంతి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా రోడ్లపై గుంతలు.. పెద్ద పెద్ద గోతులు ఉండటానికి వీల్లేదు అన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆదేశాల్లో భాగంగా, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రూ.10 లక్షల వ్యయంతో జరుగుతున్న రోడ్ల నిర్మాణ, మరమ్మతు పనులను సోమవారం మాజీ మంత్రి పుల్లారావు స్వయంగా పరిశీలించారు. కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనుల పురోగతి గురించి తెలుసుకున్న ఆయన ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి కావాలని సూచించారు. అవసరమైతే ఎక్కువమంది పనివారిని పెట్టి, నిర్దేశిత సమయానికి పనులు మొత్తం పూర్తి అయ్యేలా చూడాలని ఆయన గుత్తేదారులు, అధికారుల్ని ఆదేశించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా గుత్తేదారులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని పుల్లారావు సూచించారు. రోడ్ల మరమ్మతులు, నిర్మాణ పనుల పరిశీలనలో భాగంగా మాజీమంత్రి పురుషోత్తమపట్నం, పండరిపురం ప్రాంతాల్లోని 29, 35, 36 వార్డుల్లో జరుగుతున్న రోడ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిఈ రహీం, నాయకులు తోట రాజా రమేష్, టీడీపీ కరిమూల్లా, పఠాన్ సమథ్ ఖాన్, మద్దుమలా రవి, కౌన్సిలర్లు , పార్టీ నాయకులు తదితరులున్నారు.

# సాగునీరు విడుదల చేసిన కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వెల్లడించారు. రైతులకు సకాలంలో నీరు, ఎరువులు అందించేందుకు ప్రభుత్వ ప్రణాళికాబద్దంగా పనిచేస్తుందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే వారివారి అకౌంట్లలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. సోమవారం తిరువూరు మండలం, మల్లెల గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి కొలికపూడి శ్రీనివాసరావు రబీ సీజన్‌కు నీరు విడుదల చేశారు. కాలువ లాకులు సాగునీటికి పసుపు, కుంకుమ చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ... రబీ సీజన్లో నాట్లు ఉధృతంగా ఉండే సమయంలో తగినంత నీరు కావాలని, నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి రైతులకు సాగునీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకొండూరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి, తిరువూరు మాజీ ఏఎంసీ అలవాల రమేష్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఆకుల దుర్గాప్రసాద్, తిరువూరు నీటి సంఘం అధ్యక్షులు నరసింహారావు, బొద్దుక్కోల్ల ప్రేమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీపై వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం



పల్నాడు (చైతన్యరథం): సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపై ఏపీ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇంకా వెంకట్రామిరెడ్డిలో వైసీపీ తాలుకా వాసనలు పోలేదని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించలేనప్పుడు ఏనాడు వెంకట్రామిరెడ్డి నోరెందుకు మెదపలేదని ప్రశ్నించారు. పింఛన్ తీసుకునే ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ చేపట్టామన్నారు. ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వాధికారిగా వెంకట్రామిరెడ్డి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. గతంలో పింఛన్ల పంపిణీకి కొన్ని వేల మంది సచివాలయ ఉద్యోగులని ప్రభుత్వం ఉపయోగించిందని, సచివాలయ ఉద్యోగులని ఏమాత్రం ఇబ్బంది పెట్టకుండా... నేడు ప్రతి ఇంటికి పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. కూటమి ప్రభుత్వంపై వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భారీ విజయంతో వెంకట్రామిరెడ్డికి లాంటి కొందరు ప్రభుత్వ అధికారులకు కళ్లు బైర్లుకమ్ముకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, వాసిరెడ్డి రవి, కొలికొండ కొండలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చదలవాడకు ఆత్మీయ సత్కారం

విజయవాడ (చైతన్యరథం): గుంటూరు మెడికల్ కళాశాల 1978 బ్యాచ్ విద్యార్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, సుధారాజేశ్వరిల ఆత్మీయ అభినందన సభ ఆదివారం విజయవాడలోని ఓ హోటల్లో నిర్వహించారు. చెన్నై, హైదరాబాద్, రాజమహేంద్రవరం, పాలకొల్లు, ఒంగోలు, గుంటూరు, మాచర్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, మంచిర్యాల, విజయవాడతో పాటు ఇంగ్లండ్ నుంచి ఆయన బ్యాచ్‌కు చెందిన పలువురు వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు.. 2024 ఎన్నికల్లో నరసరావుపేట నుంచి తెదేపా తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన అరవిందబాబును అభినందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి మంచి నాయకుడిగా, శాసనసభ్యుడిగా పేరొందాలని ఆకాంక్షించారు. పాలకొల్లుకు చెందిన పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ సూర్యప్రకాశ్ వర్మ ఈ కార్యక్రమం నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణకు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు

## ◆ఎమ్మెల్యే సోమిరెడ్డి పిలుపు



సర్వేపల్లి, (చైతన్యరథం): సాంప్రదాయ వస్తువులతో భోగిమంటలు వేసి పర్యావరణాన్ని కాపడాదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, బ్లాక్ బోర్డు మిత్రమండలి ప్రతినిధులు రూపొందించిన ప్రచార పత్రాలను సోమవారం విడుదల చేశారు. సర్వశుభాల కోసం భోగి మంటలు వేయడం మన సంప్రదాయమన్నారు. తాటి ఆకుతో పాటు పిడకలు, చాటలు, గంపలు, చీపుర్లు, మంచాలు లాంటి పాత వస్తువులనే భోగి మంటల్లో వేయాలన్నారు. టైర్లు, ట్యూబులతో పాటు ప్లాస్టిక్ చీపుర్లు, చాటలు, గంపలు, రబ్బరు, చర్మంతో చేసిన చెప్పులు, టెర్లిన్ సిల్క్ వస్త్రాలు భోగి మంటల్లో వేస్తే గాలి, నీరు, నేల ప్రమాదభరిత కాలుష్యంలో చిక్కుకుంటాయన్నారు. ఆ కాలుష్యం కారణంగా టీబీ, చర్మ వ్యాధులు, నేత్ర సంబంధిత సమస్యలతో పాటు ప్రాణాంతక కేన్సర్ సోకే ప్రమాదముందన్నారు. చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆ కాలుష్యం అత్యంత ప్రమాదకరమన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. శాఖవరపు వేణుగోపాల్, డాక్టర్ కె.శ్యాం ప్రసాద్ శశాంక్, నరసాపురం ప్రసాద్, కోలా రవీంద్రబాబు, గోరంట్ల శేషయ్య, షేక్ మహమ్మద్ గౌస్, కె.రామరాఘవయ్య, షేక్ గౌస్ బాషా తదితరులు - నుడా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.



# క్రీడల అభివృద్ధికి పది శాతం నిధులిస్తా

## ● ఫిబ్రవరిలో జాబ్ మేళా

## ●ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల వెల్లడి

## ●ఘనంగా వీఎంవీప టోర్నమెంట్ ప్రారంభం

ఉదయగిరి, (చైతన్యరథం): ఎమ్మెల్యే నిధులనుండి పదిశాతం నిధులు క్రీడల అభివృద్ధికి ఉపయోగిస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వెల్లడించారు. సోమవారం వింజమూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న వీఎంసీఏ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఏడాది నుండి ఎమ్మెల్యే నిధుల నుండి 10% క్రీడల అభివృద్ధికి ఉపయోగిస్తానని తెలిపారు. నియోజకవర్గం, వింజమూరులో యువత ఎక్కువగా ఉన్నారని వారందరూ కూడా ఉద్యోగ అవకాశాల వైపు వెళ్లాలని తద్వారా నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఫిబ్రవరిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా వింజమూరులో నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజర్లను అభినందించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, కోలాహలంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్ల యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి కోడూరు నాగిరెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి జూపల్లి రాజారావు గువ్వల కృష్ణారెడ్డి జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ ఎస్ కే ఖాజావలి మంచాల శ్రీనివాసులు నాయుడు కే శ్రీనివాసులు నాయుడు జూపల్లి వెంకటేశ్వర్లు వింజమూరు ఎస్ఐ వీర ప్రతాప్, టోర్నమెంట్ ఆర్గనైజర్ సంధని,సురేష్,ప్రకాష్,సిద్ధిక్,సునీల్,పీడీ కృష్ణ సహకరించిన దాతలు పల్లాల. ప్రసాద్, ఈస్ట్ వర్డ్ కరస్పాండెంట్ మధుబాబు, ప్లేయర్స్ ప్రిన్సిపాల్ వెలుగోటి రోజా తదితరులు ఉన్నారు.



కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికిన టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్

# మీకే రంగనాథస్వామి ఆలయ చైర్మన్ పదవి

## ●మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తా

## ●నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి

## ●సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందడుగు

## ●అనునిత్యం ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

నెల్లూరు, (చైతన్యరథం): అర్యవైశ్యుల జోలికి ఎవరొచ్చినా చూస్తూ ఊరుకోనని వారికి అండగా ఉంటానని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వారు కూడా ముందుకొచ్చి పార్టీకి అండగా నిలిచారని వెల్లడించారు. వైసీపీ గూండాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అనేకమంది ఆర్యవైశ్యులు తనకు నైతికంగా మద్దతిచ్చారని చెప్పారు. అర్బన్ ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో కోటంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకి ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు.. కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి కోటంరెడ్డి చేతులు మీదుగా దుప్పట్ల పంపిణీ జరిగింది. అనంతరం కోటంరెడ్డి మట్లాడారు. ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారని.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని స్పష్టం చేశారు.. ప్రజలకు ఉపయోగ పడే సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని అన్నారు. వారికి ఎవరు ఇబ్బంది పెట్టినా.. ఊరుకోనని.. వారికి అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. తల్పగిరి రంగనాథస్వామి ఆలయ చైర్మన్ విషయాన్ని మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం కొండా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఐదేళ్లు నెల్లూరుసిటీలో పార్టీ బతికించిన నేత కోటంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు సేగు షణ్ముఖరావు , కోట గురుబ్రహ్మం , గాదంశెట్టి హేమంత్ , తులసి శ్రీకళ ,కొండ శిరీష , కోట సత్యం, ఆర్ కే టి శేషయ్య పాల్గొన్నారు.





# సేవలకు చిరునామా ఎమ్మెల్యే ఉగ్ర

## ●నిరంతరం వైద్యశిబిరాల నిర్వహణ

## ●ఖరీదైన వైద్యంతో పేదలకు చేయూత

కనిగిరి(చైతన్యరథం): ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సేవా కార్యక్రమాలను నిరంతరం సాగిస్తున్నారు. నెలరోజులకు ఒకసారి ఉచిత కంటి వైద్య శిబిరాలు, అలాగే మోకాళ్ళ కీళ్ళ మార్పిడి వైద్య శిబిరాలు, కాన్సర్ వైద్య శిబిరం ఇలా నిరంతరం కనిగిరి ప్రాంతంలో నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎంతో ఖరీదైన వైద్య సేవలను కనిగిరి ప్రాంతం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. స్తానిక అమరావతి గ్రౌండ్స్ లో సోమవారం జననీ చారిటబుల్ ట్రస్ట్ ఒమేగా హాస్పిటల్స్ సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. 93 మంది పాల్గొనగా వీరందరికీ ఉచితంగా బీపీ, షుగర్, డిజిటల్ మేమోగ్రఫి, గర్భసంచి ముఖద్వార పరీక్షలు, వైద్య పరీక్షలు చేసిన ఒమేగా హాస్పిటల్స్ వైద్యులు నిర్వహించారు. తెలుగు మహిళలు కరణం అరుణ, ధన లక్ష్మి, వాజీద బేగం, పార్వతి, దొరసాని, తులసి, షేక్ జంశీర్ అహ్మద్, షరీఫ్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను బెదిరిస్తే తాటతీస్తా

## ●కేశవరంలో భూ అక్రమార్కులపై ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్

## ●గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

## ●కేశవరంలో 340 ఎకరాల ఆక్రమిత భూమి పేదలకు పంపిణి

## ● ఎస్సీ ఎస్టీ బీసీలు మేల్కోనాలి

## ● సిలికాసురులపైనా చర్యలు

గూడూరు, (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో కేశవరం పంచాయతీలో 340ఎకరాల పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్ ప్రయోగించి పేదలకు పంచుతామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కోట మండలం కేశవరం పంచాయతీలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కేశవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మాజీ కోట మండల బీసీ సెల్ అధ్యక్షులు చాపల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌ను చాపల శ్రీనివాసులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గూడూర్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే పాశం సునీల్ ప్రజల నుంచి రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాశం సునీల్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో వేలాది ఎకరాలు వైసీపీ నాయకులు స్వాధీనం చేసుకున్నారన్నారు. వేలాది ఎకరాలు వైసీపీ నేతలు చెరలో చిక్కుకున్నదన్నారు. జగనన్న భూ రక్ష భూ సర్వే పేరుతో హద్దులను తారుమారు చేసి ప్రజలను రైతులను ఇబ్బంది పాలు చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో భూ దోపిడీకి స్కెచ్ వేశారన్నారు. అయితే వీటిని గమనించిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి హామీగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి రీసర్వేలు, రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కేశవరం కు చెందిన స్థానిక వైసీపీ నేతలు అధికార పార్టీ నాయకులు అండదండల తో నిరుపేదలకు చెందిన 340 ఎకరాల భూములను కబ్జా చేసి, రెవెన్యూ రికార్డులలో బినామీ పేర్లతో హస్త గతం




చేసుకున్నారన్నారు. నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీలకు పేదలకు చెందాల్సిన ఈ భూమిని వైసీపీ నాయకులు చెరపట్టారన్నారు. వెంటనే ఈ భూములను పేదలకు ఇచ్చివేయాలని లేని పక్షంలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా చట్ట పరంగా చర్యలు తీసుకొని ఆ భూములను పేదలకు పంచి పెడతామన్నారు. ఈ ప్రాంతంలో భూస్వాములు పేదల భూములను కబ్జా చేస్తున్నారని పేదలు మేల్కొనాలన్నారు. పేదల ఓట్లతోనే విజయం సాధించానని, పేదలను బెదిరిస్తే తోలు తీస్తా మని హెచ్చరించారు. సిలికా మైనను దోచుకున్న పెద్దలను సైతం వదిలిపెట్టమన్నారు. పాసిం సునీల్ తప్పు చేసిన ప్రశ్నించండి అన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేసింది అన్నారు. తిరుపతి పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జిలీల్ అహ్మద్ మాట్లాడుతూ వైసిపి హయాంలో భూ రికార్డును తారుమారు చేసి భూకబ్జాలు జరిగాయి అన్నారు, పాసుబుక్కులపై హద్దురాలపై ముఖ్యమంత్రి ఫోటోలు వేసుకొని ప్రభుత్వ విధానాలను అపహస్య పాలు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు రైతుల సమస్యల పరిష్కారం కొరకు, భూముల పరిరక్షణ ల్యాండ్ గగ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో కోట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, కొక్కుపాడు టిడిపి నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, తెలుగుదేశం పార్టీ కోట పట్టణ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, కోట మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోటారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సురేష్, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, నాయబ్ రసూల్, నౌషాద్,ఎండిఓ వేణు, మల్లికార్జున్, మండల సర్వేయర్, ఆర్ ఐ మధులత, వ్యవసాయ శాఖ నిరంజన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఎఈ మునిరత్నం, పంచాయతీ సెక్రటరీ అల్లా బక్షు,ఫారెస్ట్ అధికారులు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# రింగ్ రోడ్డు పనులకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన

బనగానపల్లె (చైతన్యరథం): బనగానపల్లె పట్టణంలో రూ. 50 కోట్లతో చేపట్టనున్న నూతన రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. నాడు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. నేషనల్ హైవే అథారిటీ పరిధిలో 4.5 కి.మీ, ఆర్ అండ్ బి పరిధిలో దాదాపు 11 కి.మీ. మేర మొత్తం 15 కి.మీ. పైగా రింగ్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుకానున్నాయి. ఏడాదిన్నరలో రింగ్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి బనగానపల్లె, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటు తీసుకువస్తామని మంత్రి ప్రకటించారు.

### అర్జీలను స్వీకరించిన మంత్రి

బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. నంద్యాల జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను స్వయంగా స్వీకరించారు. చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు మంత్రి దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



### గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

బనగానపల్లె పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ బీ శాఖ గెస్ట్ హౌస్ పనులను రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించతలపెట్టిన ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ప్లాన్‌ను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఆర్ అండ్ బీ శాఖ భవనాన్ని కూడా మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ నయిముల్లా, ఆర్ అండ్ బి శాఖ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

బనగానపల్లె బస్టాండ్ ఆవరణలో సోమవారం 2 నూతన బస్సు సర్వీసులను రాష్ట్ర మంత్రివ బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ రెండు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసుల్లో ఒకటి సూపర్ లగ్జరీ సర్వీసు హైదరాబాద్ – బనగానపల్లె మధ్య, మరో ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బనగానపల్లె – శ్రీశైలం మధ్య నడపాలని ఆర్టీసీ అధికారులకు మంత్రి సూచించారు.

# ఆయన ఎమ్మెల్యే.. అయినా సామాన్యుడిలా!

◆మీకోసం కార్యక్రమానికి అర్జీతో వచ్చిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

◆స్వగ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే, కలెక్టర్‌కు విజ్ఞప్తి



శింగనమల (చైతన్యరథం): ఆయనో ఎమ్మెల్యే.. అయినా సామాన్యుడిలా మీకోసం కార్యక్రమానికి అర్జీతో వెళ్లారు.. స్వగ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే, కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయడం విశేషం. వివరాల్లోకి వెళితే.. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తాను పుట్టి, పెరిగిన గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ శింగనమల మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి స్వయంగా వెళ్లి వినతిపత్రాన్ని ఇచ్చారు. శింగనమల మండల కేంద్రంలో మీకోసం కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ హాజరయ్యారు. తమ సొంత గ్రామం అలంకరాయునిపేటలో సమస్యలు అనేకం పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కోరారు.

అలంకరాయునిపేట గ్రామంలో అంతర్గత రోడ్లు, మురుగుకాలువ వ్యవస్థను కొత్తగా ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలంకరాయునిపేట నుండి సలకంచెరువు వెళ్లేందుకు మధ్యలో వంక ప్రమాదకరంగా ఉండడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, వంకపై కల్వర్టు నిర్మించాలని కోరారు. అదేవిధంగా అలంకరాయునిపేట గ్రామంలో బస్సుషెల్టర్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో ఉద్యాన పార్కు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.

స్వయంగా ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్న వ్యక్తి తమ సొంత గ్రామం కోసం సామాన్యుడిలా అర్జీ తీసుకొచ్చి, సమస్యలను వివరించడం పట్ల స్థానికులు, అలంకరాయునిపేట గ్రామస్తులు, శింగనమల ఎమ్మెల్యే శావణిశ్రీ మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుని పొగడ్తలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే అనే విషయాన్ని పక్కనపెట్టి సొంత గ్రామాభివృద్ధి కోసం ఒక గ్రామస్తుడిలా గ్రీవెన్స్‌కు రావడం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కొనియాడారు. అలంకరాయునిపేట గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకి హామీ ఇచ్చారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.5 లక్షల 15 వేల చెక్కులను సోమవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ లబ్ధిదారులకు అందజేశారు. సిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మికి 63 వేలను, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మిద్ద నడిపి హుస్సేన్‌కి 2 లక్షల మూడు వేలు, రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన సంఘపుల్లయ్యకి 1లక్ష 39 వేలను, చాగలమర్రి పట్టణానికి చెందిన నీరుకట్టు నసీరాకు 30 వేలను, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమరావతి విజయ కుమారికి రూ.80వేల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.

# శ్రీశైలంలో చిరుతపులి కలకలం!

శ్రీశైలం (చైతన్యరథం): నంద్యాల జిల్లా శ్రీశైలంలో అర్ధరాత్రి చిరుతపులి కలకలం రేపింది. పాతాళగంగలోని పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణలో చిరుత సంచరించింది. చిరుత తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. దీంతో భక్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా రాష్ట్రంలో చిరుత పులుల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. రాజన్న అనే రైతు పొలంలోని రెండు ఆవుదూడలపై పులి దాడి చేసి చంపేసింది. చిరుత సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కృష్ణా, అనంతరపురం జిల్లాల ప్రజలను చిరుతలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గన్నవరం మండలం మెట్లపల్లి శివారులో ఆదివారం ఉదయం పులి సంచారం తీవ్ర కలకలం సృష్టించింది.



# క్రైస్తవుల సంక్షేమానికి చంద్రబాబు కృషి

◆టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు స్పష్టీకరణ

కడప (చైతన్యరథం): క్రైస్తవుల సంక్షేమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా రని, దీనిపై అధికారులకు ఉత్తర్వుల జారీ చేయటంపై టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, టీడీపీ నగర ప్రధానకార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా సోమవారం నగరంలోని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈటె స్వామిదాసు మాట్లాడుతూ క్రిస్టియన్ అని చెప్పుకునే జగన్ రెడ్డి క్రైస్తవులకు ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం తమ టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి క్రైస్తవ సమస్యలపై వినతిపత్రం ఇచ్చామని, వెంటనే చంద్రబాబు స్పందించి ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చనున్నారని తెలిపారు. అలాగే ఈ బడ్జెట్ సమావేశాల్లో క్రైస్తవుల సంక్షేమానికి 150 కోట్లు కేటాయించి సీఎం చంద్రబాబు క్రైస్తవుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారన్నారు. అలాగే విదేశీ విద్య, సబ్సిడీ రుణాలు, జెరూసలం యాత్రకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాబోవు రోజుల్లో క్రైస్తవులకు మరిన్ని సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు అందిస్తారని చెప్పారు. పాస్టర్ల గౌరవ వేతనానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టీడీపీ పాస్టర్ డేవిడ్, బండి విజయ్ కుమార్, క్రిస్టియన్ నాయకులు శ్యామ్ పాల్గొన్నారు.



# భారత్‌లో హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం!

◆ముగ్గురు చిన్నారులకు పాజిటివ్..


◆ కర్ణాటకలో రెండు, గుజరాత్‌లో ఒకటి నమోదు

న్యూఢిల్లీ: చైనాలో హెచ్‌ఎంపీవీ కలకలం సృష్టిస్తుండగా భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు కేసులు వెలుగు చూసినట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. గుజరాత్‌లో ఒక అనుమానిత కేసు నమోదైంది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధారణ కాగా.. అహ్మదాబాద్‌లో చిన్నారి మాత్రం ఇదే వైరస్ లక్షణాలతో చికిత్స పొందుతోంది.

"దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే దీనిపై ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కాగా.. మూడు నెలల చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. చైనాలో కనిపించిన రకం ఇదీ ఒకటేనా..? కాదా..! తెలియాల్సి ఉంది. హెచ్‌ఎంపీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు. దీని బారినపడే అవకాశాలు ఎక్కువ.

**అప్రమత్తమైన భారత్..**

చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు



విజృంభిస్తున్నాయన్న వార్తలతో భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్ఫ్లూఎంజా, ఆర్ఎస్వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్ఎస్‌వీ హెచ్‌ఎంపీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

**ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం:కర్ణాటక సీఎం**

బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారుల్లో హెచ్‌ఎంపీవీ వైరస్ పాజిటివ్ తేలడంపై కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలో మూడు కేసులు బయటపడినట్లు ఐసీఎంఆర్ ధ్రువీకరించడంపై కర్ణాటక సీఎం సిద్దరామయ్య స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావుతో మాట్లాడాను. ఆయన సత్వరమే స్పందించి ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వం అమలు చేస్తుంది. ఈ వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం" అన్నారు.

**ప్రపంచ వ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ.. బాంబ్ పేల్చిన ఐసీఎంఆర్**

దేశంలో అత్యున్నత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా 'వ్యాప్తి'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది.

**భయపడాల్సిన అవసరం లేదు: మంత్రి జేపీ నడ్డా**

దేశంలో మూడు హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు నమోదు కావడంపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ వైరస్ కొత్తదేమీ కాదని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖతో పాటు ఐసీఎంఆర్, ఎన్సీడీసీ నిశితంగా గమనిస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. "హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్ కాదని ఆరోగ్య రంగ నిపుణులు స్పష్టం చేశారు. ఈ వైరస్‌ను 2001లో గుర్తించారు. చాలా ఏళ్లుగా ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తిలో ఉంది. గాలి, శ్వాసప్రక్రియ ద్వారా ఇది వ్యాపిస్తుంది. అన్ని వయసుల వారినీ ప్రభావితం చేస్తుంది. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇటీవల వచ్చిన నివేదికల ప్రకారం.. చైనాలో ఈ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ.. ఆరోగ్యపరమైన సవాళ్లపై తక్షణ స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అందువల్ల భయపడాల్సిన అవసరం లేదు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం." అని నడ్డా పేర్కొన్నారు.

# త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం

◆ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ




హైదరాబాద్ : త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేల్లో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుందని అన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించిందన్నారు. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని అన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామని తెలిపారు. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యమన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని అన్నారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టామన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందన్నారు. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయని అన్నారు. గడిచిన పదేళ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించామని వివరించారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుందన్నారు. రైల్వే ఆధునీకరణ దేశ ముఖచిత్రాన్నే మారుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.



**ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య**

# భద్రతా బలగాల వాహనం పేల్చివేత తొమ్మిది మంది జవాన్లు దుర్మరణం

◆పలువురికి తీవ్ర గాయాలు

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 9 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్



చెన్నై: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయగీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు.

కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు.

**కేరళలో లోయలో పడ్డ బస్సు**

# నలుగురు మృతి

**32 మందికి తీవ్ర గాయాలు**

తిరువనంతపురం: బస్సు లోయలో పడ్డ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మరణించగా.. మరో 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన కేరళలోని కొటరక్కర-దిండిగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రేక్ ఫెయిల్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

తమిళనాడులోని తాంజావూర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు తిరిగి స్వస్థలం అలప్పుజా జిల్లాలోని మావెలిక్కరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇడుక్కి జిల్లాలోని కల్లివాయల్ ఎస్టేట్ సమీపంలో సోమవారం ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన నలుగురు మృతులు.. అరుణ హరి (55), రామ్మోహన్ (40), సంగీత (45), బిందు ఉన్నితాన్ (59)గా గుర్తించామన్నారు. వీరంతా మావెలిక్కర వాసులను చెప్పారు.

### బంగ్లా మాజీ ప్రధాని
## హసీనాపై ఐసీటీ రెండో వారెంట్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసీటీ) సోమవారం మరో వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు మరో 12మంది పేర్లనూ దీనిలో చేర్చింది. దేశంలో పలువురి అదృశ్యాలు, హత్యలకు సంబంధించి ఈ వారెంట్ జారీ అయ్యింది. వారిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడానికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు విధించింది. హసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్ధిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహసాన్ వీరిలో ఉన్నారు. హసీనా భారత్‌కు వెళ్లిపోయిన నాటినుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తాజాగా వారెంట్ జారీ చేసిన ఐసీటీ.. అనంతరం ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. హసీనాపై తొలి వారెంట్ గతేడాది అక్టోబర్‌లో జారీ అయింది. దీనిలో ఆమెతోపాటు 45మందిని నిందితులుగా చేర్చారు. నాటి నవంబర్ 18నాటికి తమ ఎదుట హాజరుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ, అవి అమలు కాలేదు.

విద్యార్థి ఉద్యమం ముగిసిన తర్వాత కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఓ హామీ ఇచ్చింది. ఉద్యమంలో ఆందోళనకారుల ప్రాణాలు తీసిన వారిని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఎదుట హాజరుపరుస్తామని పేర్కొంది. హసీనా దేశం వీడిన తర్వాత హింస చెలరేగడంతో బంగ్లాదేశ్‌లో దాదాపు 230మంది ప్రాణాలు కోల్పోయారు. జులై మధ్యలో విద్యార్థి ఉద్యమం ప్రారంభం నుంచి చూస్తే దాదాపు 600మంది ప్రాణాలు కోల్పోయారు.

## దూసుకొచ్చిన పోలార్ వర్టెక్స్

అమెరికాను భారీ మంచు వణికిస్తోంది. తాజాగా యుటాలోని కాటన్‌వుడ్ కాన్యన్‌లో మంచు తుపాను దూసుకొచ్చింది. పోలార్ వర్టెక్స్ కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గంటకు ఐదు అంగుళాల తీవ్రతతో మంచు కురుస్తున్నట్టు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. మంచు తీవ్రత కారణంగా రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. మొత్తం 12నుంచి 22 అంగుళాల మేర మంచు పేరుకుపోయినట్లు కథనం తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో 15 అంగుళాల వరకూ మంచు కురిసినట్లు 'నేషనల్ వెదర్ సర్వీస్' తెలిపింది. దీని కారణంగా విజిబులిటీ కూడా పడిపోయినట్టు పేర్కొంది. కాగా.. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు, వర్షంతో పాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయని ఇటీవల వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర తుపాను సంభవించే అవకాశం ఉన్నట్టు తెలిపింది. దీని ప్రభావం 15 రాష్ట్రాలపైనా ఉండనుందని.. మంచు తుపానువల్ల దాదాపు 30 మిలియన్ల మంది ప్రజలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది.

పోలార్ వర్టెక్స్ వల్ల ప్రతికూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గత దశాబ్దిలోనే అతి తీవ్ర శీతల తుపానుగా మారనున్నట్టు అంచనా వేసింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. వర్జీనియా, కాన్సాస్, కెంటకీ, ఆర్కాన్సాస్‌లు ఇప్పటికే ఎమర్జెన్సీ విధించాయి. తాజాగా కాటన్‌వుడ్ క్యానన్‌లో మంచు తుపాను విరుచుకుపడింది.

## నలుగురు కాదు.. 47మంది పాక్ సేన మృతి

పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎస్‌ఏ) భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు సైనికులే మరణించారని ఇస్లామాబాద్ చెబుతుండగా.. బీఎల్‌ఏ మాత్రం 47మంది సైనికులను తాము మట్టుబెట్టామని బలోచిస్థాన్ పోస్ట్ ప్రకటించింది. మరో 30మంది తీవ్రంగా గాయపడినట్టు పేర్కొంది. ఇప్పటికే ఈ దాడికి సంబంధించిన వీడియోలు, చిత్రాలు ఇంటర్నెట్లో వైరల్ అయ్యాయి. ఈ దాడిని శనివారం బలోచిస్థాన్‌లోని తుర్బత్ వద్ద నుంచి పాక్ సైనిక కాన్వాయ్.. బీఎల్‌ఏలోని మాజిద్ బ్రిగేడ్‌కు చెందిన ఆత్మాహుతి దళ యూనిట్ నిర్వహించి నట్లు ప్రకటించింది. బీఎల్‌ఏ ప్రతినిధి జైనాద్ బోలచ్ మాట్లాడుతూ.. బెహ్మన్ ఏరియా తుర్బత్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో సాయంత్రం 5.45కు దాడి చేసినట్లు వెల్లడించారు. ఐదు బస్సులు సహా ఏడు సైనిక వాహనాలతో వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు జైనాద్ వెల్లడించారు. ఈ వాహనాలు కరాచీ నుంచి తుర్బత్‌లోని పాంటియర్ కోర్ ప్రధాన కార్యాలయానికి వెళుతున్నాయని చెప్పారు.

ఈ వాహనాల్లో సైన్యంలోని వివిధ విభాగాలైన ఎంఐ 309, ఎఫ్‌సీ 117, ఎఫ్‌సీ ఎస్‌ఐయూ, ఎఫ్‌సీ 326 వింగ్, ఎఫ్‌సీ 81 వింగ్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్, ప్రస్తుత పోలీస్ అధికారి జోహైబ్ మొహసిన్ ఉన్నారు. ఈ దాడిలో బస్సు పూర్తిగా ధ్వంసమైందని.. ఇతర వాహనాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నట్టు వెల్లడించింది. ఒక సైనిక వాహనం కూడా పూర్తిగా దెబ్బతిన్నట్టు వెల్లడించింది. ఇక తమ ఇంటెలిజెన్స్ వింగ్ అయిన జిరాబ్ సమన్వయం చేయడంతో దీనిని నిర్వహించినట్లు తెలిపారు. తమ దళానికి చెందిన బహర్‌అలీ ఈ ఆత్మాహుతి దాడి చేసినట్లు ప్రకటించారు. అతడు 2017లో బీఎల్‌ఏలో చేరగా.. 2022 నుంచి మాజిద్ బ్రిగేడ్ కోసం పని చేస్తున్నట్లు పేర్కొంది.

స్థానిక రవాణా చేసే వ్యాపారులు పాక్ సైన్యానికి ఎలాంటి వాహనాలు అందించినా వాటిని దహనం చేస్తామని బీఎల్‌ఏ ప్రతినిధి హెచ్చరించారు. తాము పాక్ సైన్యం, ప్రభుత్వ ఏజెంట్లకు బలోచిస్థాన్ హైవేలను అసురక్షితంగా మార్చేస్తామన్నారు. మరోవైపు పాక్ రక్షణవర్గాలు దీనికి సంబంధించి తమవద్ద పరిమిత సమాచారం మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు.

### భారీ డ్యామ్‌తో భారత్, బంగ్లాపై
# ప్రతికూల ప్రభావం ఉండదు: చైనా




తాము నిర్మిస్తోన్న భారీ డ్యామ్ -భారత్, బంగ్లాపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని డ్రాగన్ చైనా వాదిస్తోంది. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. ప్రపంచంలోనే అతి పెద్ద డ్యామ్ నిర్మాణంపై భారత్, బంగ్లాదేశ్‌లు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై తాజాగా డ్రాగన్ స్పందించింది. తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, భారత్, బంగ్లాదేశ్‌పై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదని స్పష్టం చేసింది. భారత్‌లో నదీ ప్రవాహంపై కూడా ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించింది. చైనా భారీ డ్యామ్ ప్రాజెక్టుపై ఇటీవల భారత విదేశాంగ శాఖ స్పందించడం తెలిసిందే. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని కూడా భారత్ వ్యాఖ్యానించింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టులవల్ల దిగువనున్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ అంశంలో పారదర్శకతతోపాటు దిగువ దేశాలతో సంప్రదింపులు జరపాల్సిన అవసరముందని స్పష్టం చేసింది.

బ్రహ్మపుత్రను టిబెట్‌లో యార్లింగ్ త్సాంగ్పో అంటారు. దీనిపై 19,700 కోట్ల డాలర్ల వ్యయంతో బృహత్తర డ్యామ్‌ను నిర్మించాలని చైనా ఇటీవల నిర్ణయించింది. హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్ ప్రదేశ్‌కు నదీ గమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మించాలన్నది చైనా ప్రణాళిక. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు లేకపోలేదు. రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్‌నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదముందన్నది భారత్ ఆందోళనకు కారణం.

### తూర్పు సముద్రంలోకి
# ఉత్తర కొరియా క్షిపణుల ప్రయోగం



ఉభయ కొరియా దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో వారిమధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికితోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన చర్యలతో దక్షిణ కొరియాను కవ్విస్తున్నారు. ప్రస్తుతం దక్షిణ కొరియాలో రాజకీయ గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అక్కడి పరిస్థితులు తెలుసుకోవడానికి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా తూర్పు సముద్రంలోకి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా పేర్కొంది. 2025లోనూ ఉత్తర కొరియా ఆయుధ పరీక్షలను కొనసాగిస్తోందని ద సౌత్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఎన్ని క్షిపణులు ప్రయోగించింది.. అవి ఎంతదూరం వెళ్లింది మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. దేశంలో తలెత్తిన రాజకీయ సంక్షోభం, ఉత్తర కొరియా నుంచి అణుముప్పు, ఇతర అంశాలపై ఆంటోని బ్లింకెన్‌తో దక్షిణ కొరియా చర్చిస్తున్న సమయంలో క్షిపణి ప్రయోగాలు జరగడం గమనార్హం. ఈ ప్రయోగాలను జపాన్ కూడా ధ్రువీకరించింది. ఉభయ కొరియా దేశాల మధ్య ఎన్నోఏళ్లుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గతేడాది బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం, వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడంవంటి కిమ్ కవ్వింపు చర్యలతో రెండు కొరియా దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారాయి.

### వేలకోట్లు సంపాదించా..
# ఇప్పుడేం చేయాలో తెలియట్లేదు

దాదాపుగా మనుషులందరిదీ ఒకటే ఆలోచన.. జీవితంలో కావాల్సినంత సంపాదించి, నచ్చినట్టుగా జీవించాలని. ఆ లక్ష్యాన్ని కొందరు త్వరగా చేరుకుంటారు. మరికొందరు సాధించుకునే ప్రయత్నంలోనే చివరి అంకానికి చేరుకుంటారు. కానీ ఓ యువ వ్యాపారవేత్తకు మాత్రం విచిత్ర పరిస్థితి ఎదురైంది. చిన్న వయసులోనే వేల కోట్ల రూపాయలు సంపాదించేశాడు. ఇప్పుడింక ఏం చేయాలో తెలియట్లేదని అంటున్నాడు. భారత సంతతికి చెందిన వినయ్ హిరేమత్ టెక్ సంస్థ లూమ్‌ను స్థాపించి విజయం సాధించారు. దానిని గత ఏడాది అట్లాసియన్ సంస్థకు అమ్మేశారు. ఆ విక్రయం ద్వారా వినయ్ 975 మిలియన్ డాలర్ల సొమ్ము దక్కింది. అంటే సుమారు రూ.8 వేల కోట్ల పైమాటే. అంత సంపాదించిన ఆయన వయసు 35 ఏళ్లలోపే. అలాంటి వ్యక్తి కొత్త టెక్నాలజీ గురించి ఆలోచించుకుంటూనో, కుటుంబంతో సరదాగా గడుపుతూనో ఉంటారేమో అనుకుంటాం. కానీ రెండు రోజుల క్రితం ఆయన పెట్టిన పోస్టు మాత్రం ప్రతిఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. "నేను ధనవంతుడినయ్యా.. ఇప్పుడు ఏంచేయాలో తెలియడం లేదు. కావాల్సినంత ఆర్థిక స్వేచ్ఛ ఉన్నా ఓ సందిగ్ధంలో ఉన్నాను. జీవితంపై అంత సానుకూలంగా ఏమీ లేను. ఎవరి సానుభూతి పొందడానికో నేను ఈ




పోస్టు పెట్టడం లేదు. అసలు ఏ ఉద్దేశంతో ఈ సందేశం రాస్తున్నానో కూడా నాకు తెలియదు" అంటూ తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు.

గత ఏడాది కంపెనీని అమ్మిన తర్వాత వినయ్ తన గర్ల్ ఫ్రెండ్‌తో కలిసి ప్రయాణాలు చేయడం మొదలుపెట్టారట. ఎన్నో ప్రాంతాలు తిరిగేశారు. కానీ తనకున్న అభద్రతాభావంవల్ల ఆమెతో విడిపోయానని అన్నారు. "ఆమె ఈ పోస్టు చదువుతున్నట్టయితే... ఈసందర్భంగా సారీ చెప్పాలనుకుంటున్నాను. నీకు కావాల్సినవిధంగా నేను ఉండలేకపోయాను. నీవు అందించిన అనుభూతులకు కృతజ్ఞతలు" అని వెల్లడించారు.

తన సంస్థను కొనుగోలు చేసిన సంస్థలోనే పనిచేసే అవకాశం వచ్చింది. అట్లాసియన్ 60 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఆఫర్ చేసింది. అయితే వినయ్ ఆ అవకాశాన్ని వదులుకున్నారు. రోబోటిక్ సంస్థను స్థాపించాలని చేసిన ప్రయత్నమూ నిరాశే మిగిల్చిందన్నారు. అలాగే ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామివంటి వారితో పని చేయాలన్న ప్రయత్నమూ ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం హవాయి ద్వీపంలో ఫిజిక్స్ నేర్చుకుంటున్నారు. దానికి సంబంధించిన అంశాలపై దృష్టిసారించారు. కానీ ఈయన పెట్టిన పోస్టు మాత్రం చర్చనీయాంశంగా మారింది.

# టెస్టుల్లో 'టూ టైర్' విధానం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు

## - ఆసక్తిగా ఐసీసీ ఛైర్మన్ జైషా ?

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరిగిన టెస్టు సిరీస్‌కు విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. మెల్బోర్న్, సిడ్నీల్లో రికార్డు స్థాయిలో ఆటను మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈ క్రమంలోనే భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి టెస్టుల్లో 'రెండంచెల' విధానం తీసుకురావాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అత్యుత్తమ జట్లు తరచూ తలపడుతూ ఉండాలని.. అప్పుడు టెస్టులకు మరింత ఆదరణ దక్కడం ఖాయమని రవిశాస్త్రి వెల్లడించాడు. ఇప్పుడు ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జై షా కూడా ఈ విధానంపై ఆసక్తిగా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ బోర్డులతో జైషా సమావేశం నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఇప్పుడున్న విధానంపై మాజీ క్రికెటర్లు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని దేశాలు తక్కువ మ్యాచ్‌లు ఆడినా ఫైనల్‌కు వస్తున్నాయని.. అన్ని టీమ్‌లకు సమానంగా టెస్టులను నిర్వహించాలని సూచిస్తున్నారు.



### ఏంటీ 2-టైర్ విధానం..

టూ-టైర్ విధానంలో ప్రదర్శనాపరంగా అత్యుత్తమ జట్లు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ తరచూ ఎక్కువ టెస్టులను ఆడాలి. ఇప్పుడు సంవత్సరానికి ఒక్కోసారి మాత్రమే తమ దేశాల్లో ప్రత్యర్థులతో తలపడుతున్నాయి. అలా కాకుండా తొలి దశలో ఈ ఆరేడు టీమ్‌లు ఒకదానితో మరొకటి ఎక్కువ మ్యాచ్‌లను ఆడతాయి. ఇక రెండో టైర్‌లో మిగిలిన టీమ్‌లు బంగ్లాదేశ్, వెస్టిండీస్, జింబాబ్వే, ఐర్లాండ్ వంటి టీమ్‌లు తమలో తాము తలపడాలి. ఇక్కడ అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఒకటి లేదా రెండు జట్లకు మాత్రమే టైర్ -1 విభాగంలో చోటు కల్పించే అవకాశం ఉంది.

అయితే, టెస్టుల్లో టూ టైర్ విధానంపై 2016లోనే చిన్న జట్ల బోర్డుల నుంచి విముఖత వ్యక్తమైంది. ఇలా చేస్తే తమ క్రికెట్‌కు ఆదరణ తగ్గిపోతుందని.. పెద్ద జట్లతో ఆడినప్పుడే ప్రేక్షకులు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారనేది ఆయా బోర్డుల వాదన. అప్పుడు బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న అనురాగ్ ఠాకూర్ కూడా ఈ విధానాన్ని వ్యతిరేకించారు. "చిన్న దేశాల క్రికెట్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఆర్థికంగానూ వారికి చాలా నష్టం కలుగుతుంది. ఆయా జట్లను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందనేది బీసీసీఐ అభిప్రాయం. అందుకే, ఈ విధానంపై నిర్ణయం తీసుకొనే ముందు చిన్న జట్లను సంప్రదించాలి. వారికి నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ఐసీసీపై ఉంది" అని ఠాకూర్ వెల్లడించారు. ఇప్పుడు ఐసీసీ చైర్మన్‌గా జైషా రావడంతో బీసీసీఐ ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బుమ్రాను తలుచుకుంటేనే భయంగా ఉంది: ఉస్మాన్ ఖవాజా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ప్రశంసల జల్లు కురిపించాడు. తాను ఇప్పటి వరకు ఎదుర్కొన్న బౌలర్లలో బుమ్రానే అత్యంతమైన కఠినమైన పేసర్ అని కొనియాడాడు. అతన్ని తలుచుకుంటేనే భయంగా ఉందని చెప్పాడు. ఐదు టెస్టల బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో బుమ్రా 9 ఇన్నింగ్స్‌లో 32 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

అయితే సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో వెన్ను గాయంతో బుమ్రా మధ్యలోనే వైదొలిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ కూడా చేయలేదు. దాంతో భారత్ నిర్దేశించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 4 వికెట్లు కోల్పోయి సునాయసంగా చేధించింది. బుమ్రా లేకపోవడంతో ఆసీస్ బ్యాటర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్‌లో తీవ్రంగా ఇబ్బందిని ఉస్మాన్ ఖవాజా అతని గైర్హాజరీలతో 41 పరుగులు చేశాడు.



బుమ్రా బౌలింగ్ చేయకపోవడం వల్లే తాము విజయం సాధించగలిగామని తాజాగా ఉస్మాన్ ఖవాజా వెల్లడించాడు. అతను బౌలింగ్ చేసి ఉండుంటే తమకు పీడకల మిగిల్చేవాడని పేర్కొన్నాడు.

'నేను ఈ సిరీస్‌లో ఒక్కసారి మినహా బుమ్రా బౌలింగ్‌లోనే ఔటయ్యాను. తరుచూ అతని బౌలింగ్‌లోనే ఔటవ్వడం సిగ్గుగా అనిపించింది. కీలకమైన ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయలేదు. అందుకు ఆ దేవుడికి ధన్యవాదాలు చెప్పుకున్నాం. ఒకవేల బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే మాకు పీడకలను మిగిల్చేవాడు. సిడ్నీ పిచ్ మీద బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం అత్యంత ప్రమాదకరం. అతను మైదానంలో లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాం. నేను ఇప్పటి వరకు ఎదుర్కొన్న బౌలర్లలో అతనే అత్యంత కఠినమైన పేసర్'అని ఉస్మాన్ ఖవాజా చెప్పుకొచ్చాడు.

ఈ సిరీస్‌లో బుమ్రా 9 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేయగా.. 9 సార్లు ఖావాజా అతని బంతులకే ఔటయ్యాడు. చివరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం బుమ్రా లేకపోవడంతో 41 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా తరపున నిలకడగా రాణించే ఖవాజా బుమ్రా కారణంగా.. ఈ సిరీస్‌లో 20.44 సగటుతో 184 పరుగులే చేశాడు.

# డబ్ల్యూటీసీ 2025-27 షెడ్యూల్



*వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరాలనుకున్న టీమ్ ఇండియాకు కంగారులు షాకిచ్చారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీసు భారత్ 1- 3తో చేజార్చుకుంది. దీంతో టీమ్ ఇండియా 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించగా.. ఆస్ట్రేలియా తుది పోరుకు అర్హత సాధించింది. జూన్ 11 నుంచి ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానంలో దక్షిణాఫ్రికా, ఆసీస్ మధ్య ఫైనల్ జరగనుంది. ఇక, ఈ ఏడాది జూన్‌లోనే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో వచ్చే డబ్ల్యూటీసీలో టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు బయటికి వచ్చాయి. ఇందులో భారత్ మొత్తం 18 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో 9, విదేశీ గడ్డపై 9 టెస్టుల్లో తలపడనుంది. ఇంగ్లాండ్ 5, వెస్టిండీస్‌తో 2, సౌతాఫ్రికాతో 2, శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5 టెస్టులు ఆడనుంది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనతో టీమ్ ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ మొదలవుతుంది. 2027 జనవరి-ఫిబ్రవరిలో స్వదేశంలో జరిగే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో భారత జట్టు మ్యాచ్‌లు ముగుస్తాయి.*

### డబ్ల్యూటీసీ 2025-27.. టీమిండియా షెడ్యూల్

- ***టీమిండియా ఇంగ్లాండ్ టూర్: 5 టెస్టులు, జూన్-ఆగస్టు 2025***
- ***వెస్టిండీస్ భారత పర్యటన: 2 టెస్టులు, అక్టోబర్ 2025***
- ***దక్షిణాఫ్రికా భారత పర్యటన: 2 టెస్టులు, నవంబర్-డిసెంబర్ 2025***
- ***టీమిండియా శ్రీలంక టూర్: 2 టెస్టులు, ఆగస్టు 2026***
- ***టీమిండియా న్యూజిలాండ్ టూర్ 2 టెస్టులు, అక్టోబర్-డిసెంబర్ 2026***
- ***ఆస్ట్రేలియా భారత పర్యటన: 5 టెస్టులు, జనవరి-ఫిబ్రవరి 2027***

# అతని కెప్టెన్సీ.. ఆల్‌రౌండ్ ప్రదర్శన ఓ చరిత్ర

## భారత క్రికెట్‌ను నిలబెట్టిన ధీరుడు కపిల్ దేవ్!

భారత క్రికట్ ప్రస్థానంలో అతనో సంచలనం. అతని కెప్టెన్సీ ఓ చరిత్ర. అతని ఆల్‌రౌండ్ ప్రదర్శన అమోఘం.! ఒక్కమాటలో చెప్పాలంటే.. '1983 ప్రపంచకప్ భారత్ గెలిచింది' అనేకన్నా 'కపిల్‌దేవ్ గెలిపించాడు' అనడంలో ఎలాంటి సందేహం లేదు.! విండీస్‌తో జరిగిన నాటి ఫైనల్లో వివ్ రిచర్డ్స్ క్యాచ్‌ను కపిల్ దేవ్ అందుకున్న తీరును నాటి క్రికెట్ అభిమానులు ఇప్పటికి మర్చిపోలేరు.! ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్ర మలుపు తిరిగింది.

ఆటగాళ్లకు కనీసం బూట్లు కూడా కొనివ్వలేని దయనీయ స్థితిలో ఉన్న భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ).. నేడు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని శాసిస్తోందన్నా.. మనదేశంలో క్రికెట్ ఓ ఆటగా కాకుండా మతంలా మారిందన్నా.. దానికి కారణం ఈ 1983 ప్రపంచకప్ విజయమే.! ఈ అపూర్వ విజయాన్నందించిన జనవరి 6, కపిల్ దేవ్ 65వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా అభిమానులు కపిల్ పాజీకి బర్త్ డే విషెస్ చెబుతూ.. అతని ఆటను గుర్తు చేసుకుంటున్నారు.

### పాక్‌లో పుట్టిన కపిల్ దేవ్

టీమిండియా కెప్టెన్‌గా భారత క్రికెట్ గతిని మార్చిన కపిల్ దేవ్.. కుటుంబం దేశ విభజన సమయంలో భారత్‌కు వలస వచ్చి చంఢీగఢ్‌లో స్థిరపడింది. తండ్రి రాంలాల్ భవనాలకు సంబంధించిన కలప వ్యాపారం చేసేవాడు. డి.ఏ.వి.కళాశాలలో విద్యనభ్యసించిన కపిల్ దేవ్‌కు 1979లో రోమీ భాటియా పరిచయం అయింది. 1980లో ఆమెను వివాహం చేసుకున్నాడు. 1996లో కపిల్ దంపతులకు అమియాదేవ్ అనే కూతురు జన్మించింది.

### ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో..

దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన కపిల్ దేవ్ 1978లో భారత జట్టులో అడుగుపెట్టారు. అక్టోబర్ 1న పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. అదే నెలలో 16న పాకిస్థాన్‌తో కెరీర్‌లో తొలి టెస్టు మ్యాచ్ ఆడారు. అక్కడి నుంచి భారత క్రికెట్ జట్టులో మంచి పేస్ ఆల్‌రౌండర్‌గా స్థిరపడిపోయారు.

కరాచీలో జరిగిన ఆ సిరీస్‌లోని మూడో టెస్టులో 33 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. తద్వారా టెస్టు క్రికెట్‌లో వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. వెస్టిండీస్ జట్టుపై ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా మైదానంలో 124 బంతుల్లోనే 126 పరుగులు తన కెరీర్‌లో తొలి టెస్ట్ శతకాన్ని సాధించారు.

### 1983 ప్రపంచకప్ విజయంతో..


1983 ప్రపంచకప్‌లో భారత్‌కు నాయకత్వం వహించిన కపిల్‌దేవ్ జట్టును విశ్వవిజేతగా నిలిపాడు. భారత్‌కు తొలి ప్రపంచకప్ అందిచడంతోపాటు వరల్డ్ కప్ టోర్నమెంట్‌లలో వెస్టిండీస్ వరుస విజయాలకు బ్రేక్ వేశాడు. నాడు కపిల్‌దేవ్ నాయకత్వంలో భారత జట్టు సాధించిన విజయంతో దేశంలో క్రికెట్ దశ మారిపోయింది. యువత క్రికెట్ పట్ల అమితమైన ఆసక్తి పెంచుకున్నారు.

ఈ క్రమంలో టెస్టు క్రికెట్‌లో 5 వేల పరుగులు చేయడంతో 400కు పైగా వికెట్లు పడగొట్టిన తొలి ఆల్‌రౌండర్‌గా కపిల్ దేవ్ చెరగని రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా వన్డే క్రికెట్‌లో భారత జట్టు తరఫున సెంచరీ నమోదు చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 17 సంవత్సరాలపాటు భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు.

### కపిల్ ట్రాక్ రికార్డ్..

1994లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోల్ ప్రకటించాడు. తన చివరి టెస్టు మ్యాచ్‌ను 1994లో మార్చి 19న న్యూజిలాండ్‌తో ఆడాడు. ఇక చివరి వన్డే మ్యాచ్‌ను 1994 అక్టోబర్ 17న వెస్టిండీస్‌తో ఆడాడు. మొత్తంగా తన టెస్టు కెరీర్‌లో 131 టెస్టు మ్యాచ్‌లు ఆడి 31సగటుతో 5248పరుగులు చేశాడు. ఇందులో 8సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.


అత్యధిక స్కోర్ 163 పరుగులు. అదే సమయంలో 434 వికెట్లు పడగొట్టాడు. ఓ మ్యాచ్‌లో అత్యధికంగా 11 వికెట్లు తీశాడు. ఓ ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు తీశాడు. ఇక 225 వన్డే మ్యాచ్‌ల్లో 23 సగటుతో



3783 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 14 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అదే సమయంలో 253 వికెట్లు పడగొట్టాడు. అత్యధికంగా ఓ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీశాడు. మొత్తంగా తన కెరీర్‌లో 356 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 9,031 పరుగులు చేయడంతోపాటు 687 వికెట్లు తీశాడు. రిటైర్ అయ్యాక కొంత కాలం భారత జట్టుకు కోచ్‌గా కూడా పని చేశాడు.


బ్లోఅప్
అమృత అయ్యర్

## కలిసి చూద్దాం బ్రదర్...



సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఫతేహ్'. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమైంది. జనవరి 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే 'ఫతేహ్' కొత్త ట్రైలర్‌ను నటుడు మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా విడుదల చేస్తూ.. ఆయన సినిమా మంచి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. "యాక్షన్ ప్యాక్‌గా సిద్ధమైన ట్రైలర్ చూడటానికి ఎంతో అద్భుతంగా ఉంది. నా స్నేహితుడు సోనూసూద్‌కు ఆల్ ది బెస్ట్. ప్రతి ఒక్కరూ వెండితెరపై చిత్రాన్ని వీక్షించాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. దీనిపై సోనూసూద్ స్పందించారు. "లవ్ యూ బ్రదర్, మనిద్దరం కలిసి సినిమా చూద్దాం" అని రిప్లై ఇచ్చారు. 'దూకుడు' 'ఆగడు' చిత్రాల్లో మహేష్ బాబు, సోనూసూద్ నటించారు. ఈ చిత్రాల్లో సోనూసూద్ విలన్ పాత్రలు పోషించారు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమే 'ఫతేహ్' సైబర్ మాఫియా కథ ఆధారంగా చిత్రీకరించారు. ఫతేహ్ (సోనూసూద్) అనే మాజీ అధికారి పంజాబ్‌లో ప్రశాంతంగా జీవనం సాగిస్తుంటాడు. సైబర్ క్రైమ్‌లో చిక్కుకున్న పల్లెటూరి అమ్మాయిని ఎలా రక్షించాడన్నది కథ.



## సాంగ్స్‌కి రెడీ అవుతున్నాడు..

ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్. భారీ అంచనాల మధ్య నిర్మితమవుతున్న మూవీ అప్డేట్‌పై అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీలో నాలుగు పాటలను ప్రస్తుతం సిద్ధం చేశారట. వైవిధ్యమైన థీమ్స్ వీటిని డిజైన్ చేసినట్లు చిత్రబృందం చెబుతోంది. ఇందులో మెలోడీస్తో పాటు, మాస్‌తో డ్యాన్స్ వేయించే సాంగ్ కూడా ఉందట. "చిత్ర బృందం ఈ పాటలను భారీ హంగులతో తీయనుంది. అదిరిపోయే కొరియోగ్రఫీతోపాటు, అద్భుతమైన లొకేషన్లలో వీటిని చిత్రీకరించనున్నారు. ప్రభాస్ కూడా ఇందుకు పూర్తి సమయం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన వెకేషన్లో ఉన్నారు. అది పూర్తయిన వెంటనే మొదట రాజాసాబ్ సెట్లోనే అడుగు పెడతారు. ఈ సినిమాకే మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి చివరినాటికి లేదా, మార్చి మొదటివారానికల్లా చిత్రాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాతే తన తదుపరి ప్రాజెక్టపై దృష్టి పెట్టనున్నారు" అని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్'పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్దికుమార్, సంజయ్ దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న మూవీ వేసవి కానుకగా మే 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.



## సంక్రాంతి తెస్తున్నారు!

సంక్రాంతికి రానున్న సినిమాల్లో పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పటికే ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో స్టార్ హీరో వెంకటేష్ నటిస్తున్న సినిమానుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులు ఆకట్టుకుంది. అయితే, తాజాగా చిత్ర ట్రైలర్‌ను సూపర్ స్టార్ మహేష్‌బాబు చేతుల మీదుగా డిజిటల్ లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ప్యూర్ కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్, ఆకట్టుకునే యాక్షన్‌తో నింపేశాడు దర్శకుడు అనిల్ రావిపూడి. వెంకటేష్‌ను చాలా రోజుల తర్వాత మళ్లీ ఇలాంటి ఫ్యామిలీ కంటెంట్‌లో చూడటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ట్రైలర్‌లో వెంకటేష్ తనదైన మార్క్ వన్ లైనర్ పంచులతో ఆకట్టుకున్నాడు. హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరికి కూడా మంచి పాత్రలు పడినట్లుగా ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే ట్రెమెండస్ రెస్పాన్స్ తెచ్చిపెట్టాయి. ఈ సినిమాలో బీజీఎం సూపర్‌గా ఉండబోతుందని ట్రైలర్‌లో తెలుస్తోంది. మొత్తానికి అనిల్ రావిపూడి తనకు ఎంతో కలిసొచ్చే కమర్షియల్ అంశాలను ఏమాత్రం మిస్ కాకుండా ఈ సినిమాలో ఉండేలా చూసినట్టు కనిపిస్తుంది. ఇక సంక్రాంతికి ఫ్యామిలీ మొత్తాన్ని ఆకట్టుకునే సినిమాగా 'సంక్రాంతికి వస్తున్నాం' నిలవనుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.

## పార్వతిగా కాజల్

మంచు విష్ణు లేటెస్ట్ చిత్రం "కన్నప్ప". ఈ చిత్రం కోసం విష్ణు కష్టపడుతున్నాడు. పైగా సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ లాంటి ఎంతోమంది అగ్రనటులు కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో కాజల్ పాత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. కాజల్ పార్వతీదేవిగా కనిపించనున్నట్టు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. చిత్రంలో శివుడిగా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ నటిస్తున్నారు. కాగా ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా రిలీజ్ కానుంది. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామాకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇది భక్తి చిత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్‌బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





## నన్నే మార్చేసిన పాత్ర..

'గేమ్ ఛేంజర్'లో అంజలి పోషించిన పార్వతి పాత్ర తన కెరీర్లోనే ది బెస్ట్ అట. ఆ సినిమాలో నటించిన తర్వాత ఆలోచనా ధోరణిలో మార్పొచ్చిందని అంటోందామె. రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంగా శంకర్ తెరకెక్కించిన చిత్రంలో అంజలి, కియారా అద్వానీ హీరోయిన్లు. శ్రీకాంత్, నవీన్‌చంద్ర, సునీల్, ఎస్.జె సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కాబోతున్న సందర్భంగా అంజలి మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఏ ఆర్టిస్టుకైనా తమ సినిమా సంక్రాంతికి వస్తుంటే చెప్పలేనంత సంతోషం. నేను నటించిన 'గేమ్ ఛేంజర్', 'మదగజరాజ' (విశాల్ హీరో) రెండు సినిమాలు రిలీజ్ అవుతుండడం రెట్టింపు ఆనందం. రెండింటినీ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్ముతున్నా అని పేర్కొన్నారు. 'నేనిందులో పార్వతి పాత్ర పోషించా. మా అమ్మ పేరు అదే. నా క్యారెక్టర్ పేరు పార్వతి అని శంకర్ చెప్పగానే మా అమ్మే గుర్తొచ్చింది. ఆ విషయాన్ని అందరితో పంచుకోవాలని ప్రీ రిలీజ్ వరకూ వేచి చూశా. పార్వతి రోల్‌కు తగ్గట్టే నటించాననుకుంటున్నా. కొన్ని సన్నివేశాల్లోని నా అభినయాన్ని శంకర్ మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. 'గేమ్ ఛేంజర్' నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం. పార్వతి ది బెస్ట్ కారెక్టర్ అవుతుంది. నాకే కాదు ఈ సినిమాకి పనిచేసిన వారందరికీ మంచి గుర్తింపు దక్కుతుంది' అంటూ అంజలి ఆనందం వ్యక్తం చేశారు.